CHANDU RK NEWS

Yuvatharam Telugu Daily | RNI APTEL/2023/88231

# యువతరం

ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు

The Voice of youth

Postal Regd.No. KNL/3-77(D)/2025-2027 తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు | సంపుటి : 02 సంచిక : 329 , | పేజిలు : 08, | వెల రూ. 4 రూ/ | ఆదివారం 15- 06 - 2025

విలేఖరులు కావలెను

రెండు తెలుగు రాష్ట్రాలలో నూతనంగా ప్రారంభించిన యువతరం తెలుగు దినపత్రిక లో పనిచేయడానికి జిల్లా ప్రతినిధులు, నియోజకవర్గ ప్రతినిధులు, మండల స్థాయి విలేఖరులు కావలెను.

సంప్రదించవలసిన నెంబర్

9989924749

7013007309

## ఏ క్షణంలోనైనా ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు..



ట్రంప్ చెప్పినా వెనక్కి తగ్గబోం

పశ్చిమాశియాలో యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. ఇరాన్‌పై దాడి చేసేందుకు ఇజ్రాయెల్ సిద్ధమైంది.

జెరుసలేం: పశ్చిమాశియాలో యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. ఇరాన్‌పై దాడి చేసేందుకు ఇజ్రాయెల్ సిద్ధమైంది. ఈ క్రమంలో ఏ సమయంలోనైనా మిగతా 2లో

## అదో ప్రమాదకరమైన ప్రాంతం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. మధ్య ప్రాచ్యం నుంచి తమ దేశ సిబ్బందిని వెనక్కు రప్పిస్తున్నట్లు ప్రకటించారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. మధ్య ప్రాచ్యం నుంచి తమ దేశ సిబ్బందిని వెనక్కు రప్పిస్తున్నట్లు ప్రకటించారు. మిగతా 2లో

### భారత పౌరుడు గర్వించేలా

## బీజేపీ ప్రభుత్వ పనితీరు

ఈ ఘనత మోదీ ప్రభుత్వానికే దక్కుతుంది

మోదీ పాలనలో దేశం గర్వించేలా అభివృద్ధి జరిగిందన్న ఈటల

ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో నాలుగో స్థానానికి తెచ్చామని వ్యాఖ్య

కేంద్ర నిధులపై రాష్ట్ర ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తోందని మండిపాటు



భారత పౌరుడు గర్వించేలా ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో కేంద్ర ప్రభుత్వ పనితీరు ఉందని మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. శామీర్ పేట్ లోని ఆయన నివాసంలో మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం 11 సంవత్సరాల సుపరిపాలనపై మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ మీడియా సమావేశంలో మాట్లాడారు. 2014 సంవత్సరానికి ముందు దేశ ఆర్థిక పరిస్థితి చాలా దారుణంగా ఉండేదన్నారు. దేశ అభివృద్ధి బీజేపీ తోనే సాధ్యమని దేశ ప్రజలు బీజేపీ కి పట్టం కట్టారని, ప్రజల నమ్మకాన్ని బీజేపీ ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. భారత పౌరుడు గర్వించేలా మిగతా 2లో

ఢిల్లీలో కేవలం కర్ణాటకలో కులగణనపై మాత్రమే చర్చించాం

డిప్యూటీ సీఎం, పీసీసీ చీఫ్ లేకుండా శాఖలపై చర్చ ఎలా ఉంటుంది?

మీడియాతో చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

తాను ఉన్నంతకాలం కాంగ్రెస్‌లోకి కేసీఆర్ కుటుంబాన్ని రానివ్వనని వ్యాఖ్య

'కర్ణాటకలో చేపట్టే కులగణన అంశంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో చర్చించేందుకే ఢిల్లీకి వచ్చా.

రాష్ట్రంలో మంత్రులకు శాఖల కేటాయింపుపై పెద్దగా చర్చ జరగలేదు.

డిప్యూటీ సీఎం, పీసీసీ అధ్యక్షుడు లేకుండా శాఖల కేటాయింపుపై ఎలా చర్చిస్తాం? తెలంగాణ చేసింది కేవలం కులగణన సర్వే మాత్రమే కాదు.

సామాజిక, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ, ఉపాధి, విద్య అంశాల సర్వే.

రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి వ్యక్తిగత డేటా పూర్తిగా మా వద్ద ఉంది.

### సామాజిక న్యాయంతో

# కేబినెట్ కూర్పు

ఏకకాలంలో ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర, దక్షిణ భాగాల నిర్మాణం?

దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం.. రీజినల్ రింగు రోడ్డుపై సీఎం సమీక్ష

దక్షిణభాగం అలైన్‌మెంట్‌పై కీలక సూచనలు

త్వరలో కేంద్రానికి నివేదిక

కేంద్రం ఆలస్యం చేస్తే హెచ్ఎండీఏతో నిర్మాణంపై ఫోకస్..!

సామాజిక న్యాయానికి పెద్దపీట వేసే పార్టీగా స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ 42 శాతం రిజర్వేషన్లను పార్టీ పరంగా అమలు చేస్తాం. ఈ మేరకు ఇతర పార్టీలను కూడా కోరతాం. కేంద్రం ఆమోదిస్తే అధికారికంగానూ అమలు చేస్తాం.కులగణన ఆధారంగా నిమ్న వర్గాలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించే విషయమై జస్టిస్ సుదర్శన్‌రెడ్డి కమిటీని నియమించాం.



'కర్ణాటకలో చేపట్టే కులగణన అంశంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో చర్చించేందుకే ఢిల్లీకి వచ్చా. రాష్ట్రంలో మంత్రులకు శాఖల కేటాయింపుపై పెద్దగా చర్చ జరగలేదు. డిప్యూటీ సీఎం, మిగతా 2లో

### ఆ పార్టీ కార్యకర్తలు

## సీఎంను నమ్మొద్దు



- కాంగ్రెస్ పార్టీ వాళ్లు రేవంత్‌ను నమ్మొద్దని.. కాంగ్రెస్‌ను ఖతం చేసి ఆయన బీజేపీలోకి పోతారని మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు.
- మంత్రుల శాఖల కేటాయింపు కోసం, కాంగ్రెస్ పార్టీ అధినేతల అపాయింట్ దొరక్క రెండు రోజులుగా ఢిల్లీలో పడిగాపులు కాసి ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నారని అన్నారు.
- గల్లీలో గలీజ్ దందాలు చేస్తూ.. ఢిల్లీలో గులాం గురిచేస్తున్నట్లు ఆయన తీరు ఉందని పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ వాళ్లు రేవంత్‌ను నమ్మొద్దని.. కాంగ్రెస్‌ను ఖతం చేసి ఆయన మిగతా 2లో

### చేనేత కళా

## నైపుణ్యం అద్భుతం



- పోచంపల్లి చేనేత ఉత్పత్తులు కేవలం సంప్రదాయ క్రమంలో ఉండకుండా, దేశవ్యాప్తంగా ఖ్యాతి పొందే స్థాయికి ఎదిగాయని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు.
- ఆయన భూదాన్ పోచంపల్లి టూరిజం పార్కును సందర్శించి మగ్గాలపై చేనేత ప్రక్రియను స్వయంగా పరిశీలించారు.

పోచంపల్లి చేనేత ఉత్పత్తులు కేవలం సంప్రదాయ క్రమంలో ఉండకుండా, దేశవ్యాప్తంగా ఖ్యాతి పొందే స్థాయికి ఎదిగాయని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. ఆయన భూదాన్ పోచంపల్లి మిగతా 2లో

### కూటమి ఏడాది పాలనపై

## వైఎస్సార్‌సీపీ బుక్ రిలీజ్

కూటమి ఏడాది పాలనంతా విధ్వంసమే.

ఏపీలో కూటమి ప్రభుత్వ ఏడాది విధ్వంస పాలనపై వైఎస్సార్‌సీపీ బుక్ రిలీజ్ చేసింది.

. జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే మోసం పేరుతో పుస్తకాన్ని పార్టీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి విడుదల చేశారు.



తాడేపల్లి: ఏపీలో కూటమి ప్రభుత్వ ఏడాది విధ్వంస పాలనపై వైఎస్సార్‌సీపీ బుక్ రిలీజ్ చేసింది.

### కూటమి అధికారంలోకి

## వచ్చి ఏడాది పూర్తి

ప్రమాద వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు.

రాబోయే కాలంలో మరిన్ని సంక్షేమ పథకాలు


ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ఏడాది పాలన దిగ్విజయంగా సాగిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు.

క్యాంపు కార్యాలయంలో కూటమి పాలన ప్రారంభమై విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సంబరాలు నిర్వహించారు.



ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ఏడాది పాలన

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికరం



- లండన్ వెళుతున్న విమానం కూలిపోవడం ఊహించలేమని పవన్ కల్యాణ్ వ్యాఖ్య
- 242 మందితో వెళుతున్న విమానం టేకాఫ్ అయ్యాక ప్రమాదం
- వైద్య కళాశాల వసతి భవనాలపై కూలడం మహా విషాదమన్న పవన్ మిగతా 2లో

కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై సీఎం చంద్రబాబు మీడియా సమావేశం

వైసీపీ కుట్రలతో రాష్ట్రాన్ని అతలాకుతలం చేయాలని చూస్తోందని ఆరోపణ

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం

అమరావతిపై వ్యాఖ్యలు, పొదిలి ఘటనలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సీఎం

ఇప్పటివరకు తన మంచితనమే చూశారని, ఇకపై ఉపేక్షించబోనని తీవ్ర హెచ్చరిక

ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాడు ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.

రాష్ట్రంలో ప్రజా భద్రత, శాంతిభద్రతలకు ఎవరు విఘాతం కలిగించినా చూస్తూ ఊరుకునేది లేదని తీవ్రంగా హెచ్చరించారు.

ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం నాడు ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా భద్రత, శాంతిభద్రతలకు ఎవరు విఘాతం కలిగించినా

### బాధ్యత లేకుండా వేలమందిని వెంటేసుకుని వెళ్లి

## పొదిలిలో హంగామా చేశారు

పొగాకు రైతులకు క్వింటాకు రూ.12 వేలు ఇస్తున్నాం

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు



చూస్తూ ఊరుకునేది లేదని తీవ్రంగా హెచ్చరించారు. వైసీపీ హయాంలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందే కాకుండా, ఇప్పుడు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక రాష్ట్రంలో అలజడులు సృష్టించేందుకు కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. "ఇప్పటివరకూ నా

### 'చంద్రబాబు ఒక నియంతలా వ్యవహరిస్తున్నారు'



- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక నియంతలా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ధ్వజమెత్తారు.
- కూటమి ప్రభుత్వం అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి, హామీలను అమలు చేయాలనే గొంతులను మాత్రం ఏడాదిది నొక్కేస్తున్నారని మండిపడ్డారు.

యువతరం
The Voice of youth
ఆదివారం 15-06-2025

## ఏ క్షణంలోనైనా ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు..

ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేయొచ్చంటూ అమెరికన్ మీడియా కథనాలు వెలుగులోకి వచ్చాయి. అయితే, ఈ దాడి ఆపాలంటూ ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కోరారు. నెతన్యాహు మాత్రం ఇరాన్‌పై దాడి విషయంలో వెనక్కి తగ్గబోమని తేల్చేశారు. ఈ నేపథ్యంలో, అమెరికా ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇజ్రాయెల్ త్వరలోనే ఇరాన్‌పై దాడి చేయనుందని.. ఈ దాడి అమెరికా అనుమతి లేకుండానే జరిగే అవకాశం ఉందని వాషింగ్టన్ పోస్ట్ కథనంలో పేర్కొంది. ఇరాన్- అమెరికాల మధ్య అణు ఒప్పందంపై చర్చలు జరగాల్సి ఉంది. ఆ చర్చలు విఫలమైతే ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేయనున్నట్లు కథనాలు హైలెట్ చేస్తున్నాయి. ఈ క్రమంలో ఇరాన్‌లో ఉన్న అమెరికన్లు తిరిగి సొంత దేశం వచ్చేయాలంటూ ట్రంప్ పిలుపునిచ్చారు. అక్కడి నుంచి అమెరికన్ సిబ్బందిని తరలించే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ప్రముఖ మీడియా హౌస్ ఆక్సియోస్ నివేదిక ప్రకారం.. ఇరాన్‌తో అమెరికా అణుఒప్పందం కుదుర్చుకునేందుకు గత కొంత కాలంగా చర్చలు జరుపుతూ వస్తోంది. తాజాగా జరిపే చర్చలు విఫలమైతే.. ఇరాన్‌పై దాడి చేసేందుకు ఇజ్రాయెల్ ప్రధాని ట్రంప్ అనుమతి కోరనున్నారు.ఇజ్రాయెల్ హెచ్చరికలపై ఇరాన్ సైతం అదే రీతిలో బదిలిస్తోందని ఆదేశ ఇరాన్ రక్షణ మంత్రి అజీజ్ నాసిర్‌జాదె హెచ్చరించారు. ఇజ్రాయెల్‌తో పాటు అమెరికా కూడా తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. అమెరికా మిలిటరీ బేసులపై నేరుగా దాడులు చేస్తామని పునరుద్ఘాటించారు. ఇరాన్ హెచ్చరికలతో అమెరికా విదేశాంగ శాఖ, బహ్రెయిన్, కువైట్ వంటి దేశాల్లో ఉన్న దౌత్య కార్యాలయాల్లో అత్యవసర చర్యల కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. మధ్యప్రాచ్యం, తూర్పు యూరోప్, ఉత్తర ఆఫ్రికాలోని యుఎస్ దౌత్య కార్యాలయాలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు పంపించాయి. అంతేకాక, బహ్రెయిన్, కువైట్ వంటి ప్రాంతాల నుంచి అవసరం లేని సిబ్బందిని స్వచ్ఛందంగా వెనక్కు పంపేందుకు అనుమతి ఇచ్చింది.అమెరికా మిలిటరీ బేసులు ప్రస్తుతం ఇరాక్, కువైట్, ఖతార్, బహ్రెయిన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి ప్రాంతాల్లో ఉన్నాయి. ఇటువంటి సున్నితమైన పరిస్థితుల్లో ఇజ్రాయెల్ నిర్ణయంతో పశ్చిమాసియా దేశాల్లో కమ్ముకున్న యుద్ధమేఘాలతో భయాందోలన నెలకొంది.

## అదో ప్రమాదకరమైన ప్రాంతం

అత్యవసరేతర దౌత్య సిబ్బందితో పాటు ఆయా దేశాల్లో మోహరించిన భద్రతాల బలగాలనూ వెనక్కి రప్పించేందుకు ఆదేశాలు జారీ చేశారాయాన. "అదో ప్రమాదకరమైన ప్రాంతం. అందుకే అక్కడి నుంచి బయటకు వచ్చేస్తున్నారు. ఇప్పటికే వచ్చేయాలంటూ ఆదేశాలు పంపించాం. ఏం జరుగుతుందో చూడాలి" అని మీడియా ప్రతినిధులతో ట్రంప్ అన్నారు. ఇరాన్‌తో పెరుగుతున్న ఉద్రిక్తత నేపథ్యంలోనే బలగాలను ట్రంప్ వెనక్కి రప్పిస్తున్నట్లు స్పష్టమవుతోంది. అదే సమయంలో 'ఉద్రిక్తతలను చల్లార్చేందుకు ఏదైనా ప్రయత్నాలు జరుగుతున్నాయా?' అని అడిగిన ప్రశ్నకు.. ఇరాన్ న్యూక్లియర్ ఆయుధాలు కలిగి ఉండటానికి అమెరికా ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించబోదు" అంటూ ట్రంప్ కామెంట్ చేశారు. రాయిటర్స్ కథనం ప్రకారం.. ఇరాక్ రాయబార కార్యాలయం నుంచి తమ సిబ్బందిలో కొంత మందిని అత్యవసరంగా వెనక్కి రావాలని అమెరికా ఆదేశించినట్లు తెలుస్తోంది. అలాగే బాగ్దాద్‌లో మోహరించిన బలగాలనూ ఉపసంహరించుకున్నట్లు తెలుస్తోంది. భద్రతాపరమైన కారణాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నప్పటికీ.. పెరిగిన ఆయిల్ ధరలు(4 శాతం పెరుగుదల) కారణమై ఉండొచ్చన్న విశ్లేషణలు తెరపైకి వచ్చాయి. మరోవైపు.. బహ్రెయిన్, కువైట్ నుంచి బలగాలను స్వచ్ఛందంగానే వెనక్కి రప్పిస్తున్నట్లు అమెరికా భద్రతా విభాగం (%హ్ఫ్వ ఐవజ్ఞుథీఎవత్%) ప్రకటించింది. అయితే ప్రాంతీయ ఉద్రిక్తతల కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేసింది. చమురు ఉత్పత్తి దేశాలైన ఇరాక్, కువైట్, ఖతార్, బహ్రెయిన్, యూఏఈలలో అమెరికా బలగాలు ఇంతకాలం మోహరించి ఉన్నాయి.

## భారత పౌరుడు గర్వించేలా బీజేపీ ప్రభుత్వ పనితీరు

నరేంద్ర మోడీ ప్రభుత్వం చేసిందన్నారు. ఆర్థిక వ్యవస్థ పూర్తిక పడిపోయిన తరుణంలో బిజెపి ప్రభుత్వం వచ్చాక ఆర్థిక వ్యవస్థ 4వ స్థానానికి తీసుకువచ్చిన ఘనత బీజేపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రపంచ దేశాలతో మంచి స్నేహపూరిత వాతావరం తీసుకువచ్చారని చెప్పారు. పాకిస్తాన్ టెర్రరిస్టులు భారత మహిళల బొట్టు తుడిచేలా భార్యలముందే భర్తలను చంపిన ఘటనకు నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ పేరిట ప్రతీకారం తీర్చుకుందన్నారు. అనేక సంక్షేమ పథకాల తీసుకువచ్చి దేశాన్ని అభివృద్ధి బాటలో బీజేపీ ప్రభుత్వం నిలబెట్టిందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కూడా కేంద్రం నుండి ఎన్నో నిధుల ఇవ్వడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కేంద్రం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి సహకరించడం లేదని చెప్పడం దారుణం అన్నారు.బీజేపీ ప్రభుత్వం అభివృద్ధిలో ముందుంది గాని చేసిన అభివృద్ధిని ప్రచారం చేయడంలో వెనుకబడి ఉందని మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే విజయ రామారావు అన్నారు. శామీర్ పేట్ లోని మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ నివాసంలో బిజెపి 11 సంవత్సరాల సుపరిపాలనపై నిర్వహించిన మీడియా సమావేశంలో విజయరామారావు మాట్లాడారు. కుంభకోణాల్లో, దోపిడీలో, మొదల్లో అప్పటి కాంగ్రెస్ కేంద్ర మంత్రులు ఇప్పటికీ జైలు జీవితం గడుపుతున్నారని అన్నారు. ఎలాంటి అవినీతికి తావు లేకుండా బిజెపి ప్రభుత్వం దేశంలో పాలన సాగిస్తుందన్నారు. మోడీ రాకముందు దేశంలో నిరుద్యోగ సమస్య, ఆర్థిక సమస్య బాగా ఉండేదన్నారు. ప్రధాని దేశ అభివృద్ధిలో మహిళలకు మహిళా రిజర్వేషన్, మహిళా బిల్లుతో వారిని భాగస్వాములుగా చేర్చారన్నారు. దేశంలోని మారుమూల గ్రామాలకు కూడా మరుగుదొడ్లను కట్టించిన మోడీకే దక్కుతుందన్నారు.

## ఆ పార్టీ కార్యకర్తలు సీఎంను నమ్మొద్దు

బీజేపీలోకి పోతారని మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు.ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. మంత్రుల శాఖల కేటాయింపు కోసం, కాంగ్రెస్ పార్టీ అధినేతల అపాయింట్ దొరక్క రెండు రోజులుగా ఢిల్లీలో పడిగాపులు కాసి ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నారని అన్నారు. గల్లీలో గలీజ్ దందాలు చేస్తూ.. ఢిల్లీలో గులాం గురిచేస్తున్నట్లు ఆయన తీరు ఉందని పేర్కొన్నారు. కేసీఆర్, కిషన్‌రెడ్డి ఒక్కటే అని రేవంత్‌రెడ్డి అన్న మాట అబద్ధం, అవాస్తవమని.. రేవంత్‌రెడ్డి బీజేపీ ఒక్కటి అన్నది వాస్తవమని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో బలహీన అభ్యర్థులను పెట్టి బీజేపీ ఎంపీలు గెలవడానికి రేవంత్‌రెడ్డి సహాయ పడ్డారని తెలిపారు. ఇదే విషయాన్ని స్వయంగా బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారని చెప్పారు.

## చేనేత కళా నైపుణ్యం అద్భుతం

టూరిజం పార్కును సందర్శించి మగ్గాలపై చేనేత ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ పోచంపల్లి ఇక్కత్ చీరలు ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచాయని, ఇటీవల ప్రపంచ సుందరీ మణుల సందర్శనతో 30% అమ్మకాలు పెరగడం గర్వకారణమన్నారు. గతంలో పుస్తకాల ద్వారా మాత్రమే తెలుసుకున్న పోచంపల్లి చేనేతను ప్రత్యక్షంగా చూసిన అనుభవం ఎంతో విలక్షణంగా ఉందన్నారు.చేనేత కార్మికులకు మార్కెటింగ్, డిజైన్, డయింగ్ అంశాల్లో శిక్షణ అవసరమని పేర్కొంటూ, ఎన్ఐటీ, ఐఐటీ వంటి సంస్థల సహకారం తీసుకోవాలని సూచించారు. నకిలీ ఇక్కత్ సమస్యను అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా నేతన్న రుణాల కింద ఉపేందర్, భాగ్యలక్ష్మి, యాదగిరికి చెక్కుల పంపిణీ జరిగింది. యాదాద్రి-భువనగిరి జిల్లా నేత కార్మికులకు రూ.2.15 కోట్లు అందించారు.చేనేత శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ థ్రిఫ్ట్ స్కీమ్, బీమా, రుణ మాఫీ, నేతన్న భరోసా వంటి పథకాలతో ప్రభుత్వం చేనేత వర్గానికి స్థిరత కల్పించిందన్నారు. పీతాంబరి, సిద్దిపేట గొల్లభామ, ఆర్మూర్ చీరలు కూడా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాయని తెలిపారు.

## 'చంద్రబాబు ఒక నియంతలా వ్యవహరిస్తున్నారు'

తాడేపల్లి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక నియంతలా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి, హామీలను అమలు చేయాలనే గొంతులను మాత్రం ఏడాదిది నొక్కేస్తున్నారని మండిపడ్డారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యాలయం నుంచి మాట్లాడిన తాటిపర్తి చంద్రశేఖర్.. కూటమి ప్రభుత్వంపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారనే విషయాన్ని గుర్తుచేశారు. 'తల్లికి వందనం పథకాన్ని సంపూర్ణంగా అమలు చేస్తున్నామని అబద్ధం చెబుతున్నారు.రికార్డ్స్ ప్రకారం దాదాపు 87 లక్షల మందికి తల్లికి వందనం అమలు చేయాలి. పదమూడు వేల కోట్ల రూపాయిలు తల్లికి వందనం పథకానికి కావాలి. కానీ తల్లులను చంద్రబాబు మోసం చేశారు. తల్లికి వందనం కాదు తల్లికి వంచనగా మార్చారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం మోసం అని తెలియదా?, దీనిపై ప్రజలు ప్రశ్నించకూడదా?, దమ్ము ధైర్యం ఉంటే ఈ ఏడాది కాలంలో మీరు అమలు చేసిన పథకాలను ముద్రించి ప్రజల ముందు ఉంచగలరా చంద్రబాబూ?, ప్రజా స్వామ్య విలువలు పాటించకపోతే ఇక ఈ ప్రభుత్వం ఎందుకు?, ఒక పథకాన్ని అమలు చేయడంలో ఇంత వంచనా?, ఇవ్వాల్సిన సొమ్ములో రెండు వేలు కట్ చేసి, తల్లికి వందనం సంపూర్ణం అని ఎలా చెబుతారు?, %ూ%4 అనేది ప్రణాళిక లేని కార్యక్రమం. దళితులు అంటే చంద్రబాబుకు చిన్నచూపు. దళితుల కుటుంబాలను జగన్‌మోహన్‌రెడ్డి పరామర్శిస్తే మీకు కడుపు మంట ఎందుకు?, రాష్ట్రాన్ని రాజకీయ ఖైదీలకు నిలయంగా మార్చారు.శవాల దిబ్బగా రాష్ట్రాన్ని మార్చాలి అనుకుంటున్నారా?, ప్రభుత్వంపై ఏడాదిలోనే ఇంతగా రైతులు తిరగ బడినట్లు చరిత్రలో ఎక్కడా లేదు.ప్రభుత్వం పై రైతులు తిరగబడితే రౌడి లా కనపడుతున్నారా?, రైతులను రౌడీలంటూ అగౌరవపరుస్తారా?, ఇదేనా మీ సంస్కారం?' అని విమర్శించారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికరం

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో చోటు చేసుకున్న ఘోర విమాన ప్రమాద ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటన అత్యంత విషాదకరమని, ఊహించలేనిదని ఆయన గురువారం ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు.వివరాల్లోకి వెళితే, అహ్మదాబాద్ నుంచి 242 మందితో లండన్‌కు బయలుదేరిన విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్పకూలిపోయిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విమానం సమీపంలోని వైద్య కళాశాల వసతిగృహ భవనాలపై కూలిపోవడం పెను విషాదానికి దారితీసిందని ఆయన తెలిపారు. ఇటువంటి దురదృష్టకర సంఘటన జరగడం తనను తీవ్రంగా కలచివేసిందని పవన్ కల్యాణ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం తీవ్ర

## సామాజిక న్యాయంతో కేబినెట్ కూర్పు

పీసీసీ అధ్యక్షుడు లేకుండా శాఖల కేటాయింపుపై ఎలా చర్చిస్తాం? తెలంగాణ చేసింది కేవలం కులగణన సర్వే మాత్రమే కాదు. సామాజిక, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ, ఉపాధి, విద్య అంశాల సర్వే. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి వ్యక్తిగత డేటా పూర్తిగా మా వద్ద ఉంది. 97 శాతం మంది సర్వేలో పాల్గొన్నారు. సర్వే చేయడంతో ఆగిపోకుండా ఆ మేరకు సామాజిక న్యాయంతో రాష్ట్ర కేబినెట్ కూర్పు చేశాం. చరిత్రలోనే తొలిసారి సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ జనాభాలో 15 శాతం ఉన్న ఎస్సీలకు 27 శాతం పదవులిచ్చాం. 4 మంత్రి పదవులతో పాటు స్పీకర్ పదవి ఎస్సీలకిచ్చాం. ఎస్టీలకు ఒక మంత్రి పదవి, డిప్యూటీ స్పీకర్ అవకాశం ఇచ్చాం. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో 8 మంది రెడ్లు, 4 వెలమలకు మంత్రులుగా అవకాశమిచ్చి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు కేవలం మూడు మంత్రి పదవులే ఇచ్చారు..' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. పార్టీ అధిష్టానంతో భేటీ నిమిత్తం మూడ్రోజుల కిందట ఢిల్లీ వచ్చిన సీఎం.. బుధవారం తన అధికారిక నివాసంలో మీడియాతో చిట్‌చాట్ చేశారు. ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే..

స్థానిక సంస్థల్లోనూ 42 శాతం రిజర్వేషన్లు

సామాజిక న్యాయానికి పెద్దపీట వేసే పార్టీగా స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ 42 శాతం రిజర్వేషన్లను పార్టీ పరంగా అమలు చేస్తాం. ఈ మేరకు ఇతర పార్టీలను కూడా కోరతాం. కేంద్రం ఆమోదిస్తే అధికారికంగానూ అమలు చేస్తాం.కులగణన ఆధారంగా నిమ్న వర్గాలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించే విషయమై జస్టిస్ సుదర్శన్‌రెడ్డి కమిటీని నియమించాం. ఆ కమిటీ సిఫారసుల మేరకు ముందుకు వెళతాం. స్థానిక సంస్థల ఎన్నికలు కోర్టులో కేసులు తేలిన వెంటనే నిర్వహిస్తాం.

ప్రక్షాళన ప్రచారంలో నిజం లేదు

పాత మంత్రుల్లో ఎవరైనా తమకు పనిభారం ఎక్కువగా ఉందని చెబితే, వారి శాఖల మార్పుపై నిర్ణయం తీసుకుంటాం. రాష్ట్ర మంత్రివర్గంలోకి కొత్తగా చేరిన వారికి తన వద్ద ఉన్న శాఖలను పంచుతా. శాఖల ప్రక్షాళనపై జరుగుతున్న ప్రచారంలో నిజం లేదు. నా వద్ద 12 శాఖలు ఉన్నాయి. వీటినే కొత్త మంత్రులకు పంచాలని భావిస్తున్నా. మిగతా వారివద్ద ఏయే శాఖలున్నాయి, ఎక్కువ శాఖలున్న మంత్రులు ఎవరిపైనైనా పని భారం ఉందా? అన్న దానిపై చర్చిస్తాం. ఎవరైనా పనిభారం ఉందంటే శాఖలను మారుస్తాం. హైదరాబాద్‌లో అందరితో మాట్లాడి నిర్ణయం చేస్తాం.

'కాళేశ్వరం'పై రెండ్రోజుల్లో ప్రజల ముందుకు..

కాళేశ్వరం అక్రమార్కులపై కచ్చితంగా చర్యలుంటాయి. రెండ్రోజుల్లో హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ పెట్టి కాళేశ్వరంపై నా అభిప్రాయాన్ని, గతంలో జరిగిన తప్పిదాలను ప్రజల ముందు ఉంచుతా. కాళేశ్వరం ప్రాజెక్టును అప్పటి ప్రభుత్వం ఏటీఎంలా మార్చుకుందని ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలు ఆరోపణలు చేస్తే, ఆ పార్టీ ఎంపీ ఈటల రాజేందర్ మాత్రం కాళేశ్వరంలో అంతా బాగానే ఉందని చెప్పడం ఏంటి? రాష్ట్రాభివృద్ధికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డే వంద శాతం అడ్డంకి. తెలంగాణ సమస్యలపై ఆయన కేంద్ర కేబినెట్‌లో ఒక్కసారైనా మాట్లాడారా? రాష్ట్రానికి ఒక్క ప్రాజెక్టు కూడా తీసుకురాలేదు. నిర్మలా సీతారామన్ చెన్నైకి, ప్రహ్లాద్ జోషి కర్ణాటకకు మెట్రో తీసుకెళ్లారు. అలాంటిది తెలంగాణ మెట్రోకు కిషన్‌రెడ్డి ఎందుకు అడ్డుపడుతున్నారు? కేటీఆర్ వ్యతిరేకిస్తున్నారు కాబట్టే కిషన్‌రెడ్డి కూడా వ్యతిరేకిస్తున్నారు. తెలంగాణకు సంబంధించిన పెండింగ్ అంశాలపై రివ్యూ జరుపుతానంటే హైదరాబాద్ సచివాలయంలో లేదంటే.. ఢిల్లీలో.. ఎక్కడైనా అధికారులతో కలిసి సమీక్షకు నేను రెడీ.

కేసీఆర్ ఫ్యామిలీ రాష్ట్రానికి శత్రువులు

కేసీఆర్ కుటుంబం రాష్ట్రానికి దుష్మన్లు (శతువులు). వారిని, బీఆర్ఎస్ నేతలను నేను ఉన్నంతవరకు కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునేది లేదు. కేసీఆర్ ఫ్యామిలీ కొరివి దెయ్యాల ఫ్యామిలీ అని గతంలోనే చెప్పా. కేటీఆర్, హరీశ్‌రావు, కవిత అసెంబ్లీ రౌడీ సినిమాలో 'బాషా'బ్యాచ్ లాంటివాళ్ళు. వాళ్ల కుటుంబ పంచాయితీ ఆ సినిమా మాదిరిగానే ఉంది. మీడియా దృష్టిన్ల తమ వైపు తిప్పుకునేందుకు డ్రామాలు ఆడుతున్నారు. కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని కవిత చెప్పింది. ఇప్పటివరకూ దానిపై కేసీఆర్ మాట్లాడలేదు.

అసమానతలున్నంత కాలం నక్సలిజం అంతం కాదు

నక్సలిజం సామాజిక సమస్య. దేశంలో సామాజిక అసమానతలున్నంత కాలం నక్సలిజం అంతం కాదు. ఎవరూ అంతం చేయలేరు. సామాజిక అసమానతలను తొలగించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో చర్యలను చేపట్టింది. ప్రధానిగా ఇందిరాగాంధీ భూ సంస్కరణలు తీసుకువచ్చారు. 'దున్నేవాడిదే భూమి'అనే నినాదం ఆదర్శంగా తెలంగాణలో నిరుపేదలకు లక్షల ఎకరాలు పంచారు. ఇళ్లు కట్టించారు. వీటివల్ల నక్సలిజం తగ్గింది. కులగణన సర్వే అమలుతోనూ నక్సలిజం తగ్గుతుంది.

రీజనల్ రింగు రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) ఉత్తర, దక్షిణ మార్గాలు ఒకేసారి నిర్మించే అవకాశాలపై రాష్ట్ర సర్కారు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. గురువారం ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర/ దక్షిణ మార్గాలపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షించారు. దక్షిణ భాగంలో అలైన్‌మెంట్ ప్రాథమికంగా ఖరారైందని ఆయనకు అధికారులు తెలిపారు. దీనిపై సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను సిద్ధం చేసి కేంద్రానికి నివేదించాలని అధికారులను సీఎం ఆదేశించినట్లు సమాచారం. ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగంతోపాటు దక్షిణ భాగం నిర్మించాలని కోరుతూ పలుమార్లు ప్రధాని మోదీ, కేంద్ర రవాణశాఖ మంత్రి నితిన్ గడ్కరీలకు సీఎం రేవంత్‌రెడ్డి వినతి పత్రాలు సమర్పించారు. ఒకవేళ ఉత్తర భాగంతోపాటు దక్షిణ భాగం ఆర్‌ఆర్‌ఆర్ నిర్మాణంపై కేంద్రం ఆలస్యం చేస్తే రాష్ట్ర ప్రభుత్వం అనుసరించాల్సిన అంశాలపై కీలకంగా సీఎం సమీక్షించారు. దక్షిణ భాగ నిర్మాణానికి ఎప్పుడు ఆమోదం తెలుపుతారన్న విషయమై కేంద్రం నుంచి స్పష్టత తీసుకోనున్నారు. ఈ విషయంలో జాప్యం చేస్తే.. హైదరాబాద్ మెట్రో డెవల్‌పమెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ), హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (హెచ్‌జీసీఎల్) పరిధిలో నిర్మాణానికి గల అవకాశాలను పరిశీలించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. అలా నిర్మాణం చేపడితే తీసుకోవాల్సిన చర్యలు, ఆర్థికాంశాలపై అధికారులకు సీఎం రేవంత్ పలు కీలక సూచనలు చేసినట్లు వినికిడి.వాస్తవంగా ఉత్తర భాగం కంటే దక్షిణ భాగం ఆర్‌ఆర్‌ఆర్ నిర్మాణంతో వేగంగా అభివృద్ధి జరుగుతుందనే చర్చ తొలి నుంచీ ఉంది. కానీ గత రాష్ట్ర ప్రభుత్వ హయాంలో ఆర్‌ఆర్‌ఆర్ మంజూరైంది. దీంతో కేంద్రంతో చర్చించిన గత ప్రభుత్వం తొలుత ఉత్తరభాగం నిర్మాణానికి ఆమోదం లభించేలా చర్యలు తీసుకోవడంతో దక్షిణ భాగం మార్గానికి ఆమోదం ఆలస్యమవుతూ వచ్చింది. రాష్ట్రంలో 2023లో ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్‌ఆర్‌ఆర్‌పై ప్రత్యేక దృష్టి సారించడంతోపాటు ఉత్తర భాగంలో ఆటంకాలన్నీ పరిష్కరించింది. కేంద్ర క్యాబినెట్ ఆమోదం లభించగానే ఉత్తరభాగం నిర్మాణం నిర్మాణానికి మార్గం సుగమమవుతుంది. రెండు భాగాలు ఒకేసారి నిర్మిస్తే నిర్మాణ వ్యయంతోపాటు దక్షిణ భాగ భూముల సేకరణకు పరిహారం ధరలు తక్కువగా ఉండే అవకాశం ఉందని ఇప్పటికే రాష్ట్ర ప్రభు త్వం వివరించినా కేంద్రం సమాధానమూ చెప్పలేదు.. నిర్ణయమూ తీసుకోలేదు. కేంద్ర నిర్ణయానికనుగుణంగా ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగం నిర్మాణానికి పూర్తిస్థాయిలో నిర్ణయానికి రావాలని సమీక్షలో ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. అయినా, దక్షిణ భాగం విషయమై మరోమారు కేంద్ర మంత్రులను కలిసి వివరించాలనుకుంటున్నారు. ఔటర్ రింగ్ రోడ్డు నుంచి ఆర్‌ఆర్‌ఆర్ వరకూ నిర్మించే రేడియల్ రోడ్లు, హైబ్రీడ్ యాన్యునిటీ మోడల్‌లో అభివృద్ధి చేసే రోడ్లపైనా సమీక్షించారు.'కేంద్రంలో బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను ఎత్తేస్తారు' అని వ్యాఖ్యానించడంతోపాటు కేంద్ర హోంశాఖమంత్రి అమిత్ షా మార్ఫింగ్ వీడియో వైరల్ చేసిన అంశంలో నిందితుడిగా ఉన్న సీఎం రేవంత్‌రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. నాంపల్లి మేజిస్ట్రేటు కోర్టులో ఉన్న ఈ కేసుపై ఈ నెల 23 వరకు ఎలాంటి విచారణ జరగకుండా స్టే విధించింది. బీజేపీ, అమిత్ షాపై తప్పుడు ప్రచారం చేసిన రేవంత్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని బీజే పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వ ర్లు దిగువ కోర్టులో ప్రయువేటు కంప్లైంట్ దాఖలు చేశారు. ఈ కేసును కొట్టివేయాలని కోరుతూ రేవంత్‌రెడ్డి హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై గురువారం జస్టిస్ కె.లక్ష్మణ్ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈనెల 23 వరకు దిగువ కోర్టులో విచారణలో ఉన్న అన్ని రకాల ప్రొసీడింగ్స్‌పై స్టే విధిస్తున్నట్లు ప్రకటించింది.

## బాధ్యత లేకుండా వేలమందిని వెంటేసుకుని వెళ్లి

మాత్రమే చూశారు. ఇకపై ఉపేక్షించేది లేదు" అంటూ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. "సమస్యలను అధిగమించడానికి మేము ప్రయత్నిస్తుంటే, రాక్షసుల మాదిరిగా రాష్ట్రాన్ని అతలాకుతలం చేయాలని, శాంతిభద్రతల సమస్యలు సృష్టించి ప్రజలను ఇబ్బందులకు గురిచేయాలని రకరకాల విన్యాసాలు చేస్తున్నారు" అని చంద్రబాబు అన్నారు. నేరాలు, ఘోరాలు చేసే వారికి కొందరు అండగా నిలుస్తున్నారని, అలాంటి వారికి ప్రజలు ఎందుకు మద్దతివ్వాలని ఆయన ప్రశ్నించారు.అమరావతిపై వైసీపీ నేతలు చేసిన అనుచిత వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, "దేవతల రాజధాని అమరావతిని వేశ్యల నగరమా? ఎంత అహంకారం ఉంటే ఇలాంటి మాటలు మాట్లాడతారు?" అని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే పొదిలిలో గొడవలు సృష్టించారని, అక్కడ మహిళలపై రాళ్లదాడి చేశారని ఆరోపించారు. తెనాలిలో గంజాయి బ్యాచ్‌ను పరామర్శించడంపైనా ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. "బాధ్యత లేకుండా వేల మందిని వెంటేసుకుని పొదిలి వెళ్లి హంగామా చేశారు. గూండాలను తీసుకెళ్లి మహిళలపై దాడి చేసి రౌడీయిజం చేస్తారా? ప్రజలు మిమ్మల్ని 11 సీట్లకే పరిమితం చేసినా మీకు ఇంకా బుద్ధి రాలేదా?" అని జగన్ ను నిలదీశారు.పొగాకు రైతులకు తమ ప్రభుత్వం క్వింటాకు రూ.12 వేల ధర కల్పిస్తోందని చంద్రబాబు తెలిపారు. అయితే, బాధ్యత లేకుండా వేలాది మందిని వెంటేసుకుని పొదిలి వెళ్లి హంగామా చేశారని విమర్శించారు."శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే చూస్తూ ఊరుకోను. ప్రజల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. రౌడీయిజం చేసి పెత్తనం చెలాయించాలనుకుంటే అలాంటి ఆటలు సాగనివ్వను" అని చంద్రబాబు స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి అనుగుణంగా సుపరిపాలనలో తొలి అడుగు వేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నేటి నుంచి తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా అందరికీ 'తల్లికి వందనం' పథకం ఇస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి గురువారంతో ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ హామీని నెరవేరుస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ, సూపర్ సిక్స్ హామీల్లో ఇది ఒక కీలకమైన పథకమని పేర్కొన్నారు.'తల్లికి వందనం' పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 67.27 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందని, ఇందుకోసం మొత్తం రూ.10,091 కోట్లు ఖర్చు చేస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. ఈ నిధుల్లో రూ.1,346 కోట్లను పాఠశాలల అభివృద్ధికి వినియోగించనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలోని అమ్మఒడి పథకంతో పోల్చినప్పుడు, తమ ప్రభుత్వం అందిస్తున్న 'తల్లికి వందనం' పథకం ద్వారా ఎక్కువ మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు. "గత ప్రభుత్వం కేవలం 42,61,965 మంది విద్యార్థులకే అమ్మఒడి పథకం అందించింది. మా ప్రభుత్వం 67,27,164 మంది విద్యార్థులకు ఈ పథకాన్ని వర్తింపజేస్తోంది. అంటే, గత ప్రభుత్వం కంటే 24,65,199 మంది విద్యార్థులకు అదనంగా సాయం అందిస్తున్నాం. వారు రూ.5,540 కోట్లు ఇస్తే, మేం రూ.8,745 కోట్లను నేరుగా తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. వారికంటే రూ.3,205 కోట్లు అదనంగా కేటాయిస్తున్నాం" అని ముఖ్యమంత్రి వివరించారు.ఒకటో తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులను కూడా ఈ పథకం కింద పరిగణనలోకి తీసుకున్నామని, పాఠశాలల్లో అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయిన వెంటనే వారికి కూడా నిధులు జమచేస్తామని హామీ ఇచ్చారు. తల్లి లేని పిల్లలకు తండ్రి లేదా సంరక్షకుల ఖాతాల్లో, అనాథ పిల్లల విషయంలో జిల్లా కలెక్టర్ నిర్దేశించిన వారికి నగదు జమ చేస్తామని తెలిపారు.

## కూటమి ఏడాది పాలనపై వైఎస్సార్‌సీపీ బుక్ రిలీజ్

జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే మోసం పేరుతో పుస్తకాన్ని పార్టీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు అంబటి రాంబాబు, విడదల రజని, మల్లాది విష్ణు, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, వరుదు కళ్యాణి, జూపూడి ప్రభాకరరావు, ఎమ్మెల్యే చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. కూటమి ఏడాది పాలనంతా విధ్వంసమే. కూటమి ప్రభుత్వం ఒక్క హామీని కూడా అమలు చేయలేదు. రెడ్‌బుక్ రాజ్యాంగాన్నే అమలు చేశారు. దీనికి వాస్తవాలు, ఆధారాలతో వైఎస్సార్‌సీపీ పుస్తకాన్ని తెచ్చాం. ఐదు కోట్ల మంది ప్రజలకు చంద్రబాబు ఎలా వెన్నుపోటు పొడిచారో వివరించాం. ఆధారాలతో సహా అన్నీ ఈ పుస్తకంలో ఉన్నాయి.జగన్ పాలన రాష్ట్ర ప్రజలకు బంగారు భవిష్యత్తులాంటిది. కానీ, ఈ ఏడాది చంద్రబాబు పాలన అంతా చీకటిమయమే. చంద్రబాబు దుష్టపాలన మొత్తం బుక్ వేస్తే కనీసం 5వేల పేజీలు అవుతుంది. చంద్రబాబు దుష్ట పాలనకు ముకుతాడు వేయాలి. ఇంకా నాలుగేళ్లు ఉంది కదా అని ఆలోచించ కూడదు. ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయటం లేదని గట్టిగా ప్రశ్నించాలి. ఈ పుస్తకాన్ని అందరూ చదవాలి' అని కోరారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో గోదావరి కృష్ణా నదీ పరివాహక ప్రాంతాల్లో వీలైనంతవరకు ప్రాణ, ఆస్తి, ఆర్థిక నష్టం జరగకుండా ఇప్పటి నుండే పకడ్బందీ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.గోదావరి, కృష్ణా నదీ పరివాహక ప్రాంతాల్లో వరద నిర్వహణపై ఆయా జిల్లాల కలెక్టర్లతో సచివాలయంలోని తన చాంబర్‌లో మంత్రి పొంగులేటి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల వల్ల నష్టం జరిగిన తర్వాత స్పందించేదానికంటే నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్ తరహాలోనే రాష్ట్రస్థాయిలో వరద ప్రభావిత ప్రాంతాలలో చేపట్టవలసిన చర్యలు, విపత్తుల నిర్వహణ విభాగం బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై హైడ్రా కమిషనర్, అగ్నిమాపక డీజీ, విపత్తుల నిర్వహణ కమిషనర్, కమాండ్ కంట్రోల్ సెంటర్ డైరెక్టర్, నీటిపారుదల, ఆర్‌అండ్‌బీ, ఆరోగ్య శాఖల కమిషనర్లతో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఈ కమిటీ వారం రోజుల్లో నివేదిక ఇస్తుందని.. ఆ నివేదిక ప్రకారం చర్యలు చేపడతామని తెలిపారు.ఈ ఏడాది వర్షాకాల సీజన్ అనుకున్నదానికంటే 15 రోజుల ముందుగానే వచ్చిందని, దీనిని దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని, అన్ని విభాగాలతో సమన్వయం చేసుకొని ప్రకృతి వైపరీత్యాల ప్రభావం వీలైనంత వరకు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని పొంగులేటి సూచించారు. గోదావరి, కృష్ణా నదీ పరివాహక ప్రదేశాలలో జూలై, ఆగష్టు, సెప్టెంబర్ నెలల్లో హఠాత్తుగా వచ్చే వర్షాలతో ఊహించని వరదలు వస్తున్నాయని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటి నుంచే పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. నిర్వాసితులను గుర్తించి వారిని అక్కడి నుంచి శాశ్వతంగా తరలించి వారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గతేడాది పరివాహక ప్రాంతాల్లో తక్కువ సమయంలో ఎక్కువ వర్షం పడడం వల్ల నష్టం ఎక్కువగా జరిగిందని.. ఈసారి కూడా అటువంటి పరిస్థితి ఎదురైతే నష్టాన్ని తగ్గించే విధంగా ముందస్తుగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.రెవెన్యూ విపత్తుల నిర్వహణ శాఖ మూస పద్ధతికి స్వస్తి చెప్పి మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని అన్ని శాఖలతో సమన్వయంతో పనిచేయాలని పొంగులేటి ఆదేశించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌కు, నిర్వహణ, ముందస్తు హెచ్చరికల కోసం అవసరమైన యూజర్ ఐడీలను ఇవ్వాలని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఆయా జిల్లాల్లో పరిస్థితులను బట్టి వరదల కార్యాచరణ ప్రణాళికలను ఈనెల 30వ తేదీలోగా తయారు చేసుకోవాలని ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆపద మిత్ర వాలంటీర్స్, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ సహాయంతో సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

## కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి

దిగ్విజయంగా సాగిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు.క్యాంపు కార్యాలయంలో కూటమి పాలన ప్రారంభమై విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సంబరాలు నిర్వహించారు. ఎన్డీయే కూటమి నాయకులు వాసంశెట్టి సత్యం, పోలిశెట్టి చంద్రశేఖర్, మహిళా నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో కేకు కట్ చేశారు. అనంతరం మిఠాయిలు పంచి, శుభాకాంక్షలు తెలుపుకుంటూ వేడుక చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం ఆనందంగా ఉందన్నారు. రామచంద్రపురం నియోజకవర్గం పట్ల ప్రత్యేకమైన ప్రణాళిక కలిగి రూ.120 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేశామన్నారు. గత వైసీపీ పాలకులు చేసిన తప్పులు సరిచేసి, ప్రజా సంక్షేమాన్ని, నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారిస్తూ, ప్రజల అభిప్రాయలకు విలువిస్తూ వారి ఆలోచనలు, ఆకాంక్షలను నిజం చేస్తూ కూటమి ప్రభుత్వం పరిపాలన కొనసాగించడం జరుగుతుందని తెలిపారు.గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అవినీతి అక్రమాలు, నేరాలకు నిలయంగా మారిన రాష్ట్రాన్ని రక్షించుకోవాలన్న లక్ష్యంతో కూటమి పాలన సాగిస్తుందన్నారు. రాబోయే కాలంలో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రామచంద్రపురం నియోజకవర్గాన్ని సువర్ణ రామచంద్రపురంగా అభివృద్ధి పరిచి ప్రజా పరిపాలన కొనసాగిస్తామన్నారు. కూటమి ఏడాది పాలన సందర్భంగా తల్లికి వందనం పథకం అమలు చేయడం గర్వకారణం అన్నారు.ఏడాది కాలంలో నియోజవర్గం తో పాటు, కార్మిక శాఖను, కార్మికుల సంక్షేమాన్ని మరింత పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. ఈ క్రమంలో నిరుద్యోగ యువత కోసం సుమారు 24 జాబ్ మేళాలు నిర్వహించి ప్రఖ్యాత కంపెనీలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అండగా, అందుబాటులో ఉంటామని మంత్రి వాసంశెట్టి సుభాష్ హామీ ఇచ్చారు.

ఈ ఘటనలో మొత్తం 265 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ అహ్మదాబాద్ చేరుకున్నారు. ఘటనాస్థలానికి వెళ్లి అక్కడి పరిస్థితిని పరిశీలించారు. ప్రమాద వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు.అక్కడి నుంచి నేరుగా అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రికి చేరుకున్నారు. ప్రమాదంలో గాయపడిన వారిని ప్రధాని పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు. ఆయన వెంట గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర హోంమంత్రి హర్ష్ సంఘవి తదితరులు ఉన్నారు.మరోవైపు ఎయిరిండియా ఎండీ, సీఈఓ క్యాంప్‌బెల్ విల్సన్ కూడా ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లారు. ఘటన జరిగిన తీరును పరిశీలించారు. ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించారు. బ్రిటిష్ హైకమిషన్ అధికారులు కూడా నేడు అహ్మదాబాద్‌కు చేరుకున్నారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. జాగిలాల సాయంతో మృతదేహాల కోసం శిథిలాల కింద గాలిస్తున్నారు.ఈ ప్రమాద సమయంలో విమానంలో మొత్తంప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు.



## కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల లో

# ప్రపంచ రక్తదాన దినోత్సవం






కర్నూలు వైద్యం జూన్ 14 యువతరం న్యూస్: ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆసుపత్రి ఆవరణ నుండి రాజ్ విహార్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి, ధన్వంతరి హాల్ లో వివిధ సొసైటీ వారు ఎంతో మందికి రక్తదానం చేసిన వారికి మెమొంటో మరియు శాలువాతో సత్కరించి వారు చేస్తున్న సేవలను కొనియాడారు. రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడాలని ప్రతి ఒక్కరికి పిలుపునిచ్చారు అనంతరం రక్తదానం చేస్తే ఎంతో మందికి ప్రాణదానం చేసినట్లు అవుతుందని అని అన్నారు. "ప్రపంచ రక్తదాతల దినోత్సవం" సందర్భంగా.. రక్తదానాన్ని ప్రోత్సహించండి. ఆపదలో, అత్యవసర శస్త్రచికిత్సల్లో వున్నవారి కోసం ప్రాణదాత కాండీ అని అన్నారు. కర్నూల్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ చిట్టి నరసమ్మ మాట్లాడుతూ:- ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎంతో మంది రక్తం లేక చనిపోతున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయని అందువల్ల ప్రతి ఒక్కరు విధిగా తమ రక్తాన్ని బ్లడ్ బ్యాంకుల్లో దానం చేయాలని దీని వల్ల ఎటువంటి అనారోగ్య సమస్యలు ఉండవని అన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని అని అన్నారు. ఈ కార్యక్రమానికి ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్, సింధు సుబ్రహ్మణ్యం, అడిషనల్ డీఎంహెచ్ఓ, మరియు లెప్రసి టీబి మెడికల్ ఆఫీసర్, డా.భాస్కర్ రాజు, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.కిరణ్ కుమార్, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్, డా.రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి








## రక్త దాతలకు కృతజ్ఞతలు.

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




కర్నూలు కలెక్టరేట్ జూన్ 14 యువతరం న్యూస్: రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక రెడ్ క్రాస్ సొసైటీ ఆవరణంలో వైద్య ఆరోగ్య శాఖ, రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రపంచ రక్త దాత దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో రక్తదానాన్ని ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం జూన్ 14 వ తేదీన ప్రపంచ రక్త దాత దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. అన్ని దానాల కంటే ప్రాణాలను నిలిపే రక్తదానం చాలా గొప్పదన్నారు. రక్తదానం చేసిన వ్యక్తులను జూన్14 వ తేదీన ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా సన్మానం చేసుకుంటామన్నారు. అదే విధంగా వారి సేవలకు కృతజ్ఞతలు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. రక్తదానం చేయడం ఆరోగ్యానికి కూడా ఎంతో మంచిదన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం థీమ్ ప్రతి సంవత్సరం మారుతూ ఉంటుందని, తమకు తెలియని వ్యక్తుల కోసం తమ రక్తాన్ని దానం చేసే నిస్వార్థ వ్యక్తులకు గుర్తింపుగా, ఈ సంవత్సరం "రక్తం ఇవ్వండి, ఆశను ఇవ్వండి కలిసి మనం ప్రాణాలను కాపాడుకుందాం" అనే థీమ్ తో ప్రపంచ రక్తదాతల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు.దేశంలో ప్రతి సంవత్సరం 5 కోట్ల మందికి రక్తం అవసరం ఉందన్నారు. బ్లడ్ డొనేషన్ కేంద్రాల ద్వారా కేవలం 3.5 కోట్లు మాత్రమే డొనేట్ అవుతుందన్నారు. ఇంకా 1.5 కోట్లు కొరత ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో 6.5 లక్షల మందికి రక్తం అవసరం ఉంటే కేవలం 4 లక్షలు మాత్రమే డొనేట్ అవుతుందన్నారు. కర్నూలు జిల్లాలో 45 వేలు అవసరం ఉంటే 35 వేల మాత్రమే డొనేట్ అవుతుందన్నారు. ఆ కొరత ఉండడంతో రక్తం అత్యవసరం ఉండే వారు రక్తం దొరకక మరణించే అవకాశం ఉంటుందన్నారు. రక్తదానం చేయడం ద్వారా మనిషి ప్రాణాలను కాపాడే అవకాశం ఉందని ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని కలెక్టర్ కోరారు. ప్రజల్లో రక్తదానం మీద అవగాహన కల్పించి రక్తదానం చేసే విధంగా ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు.. ఈ సందర్భంగా పలువురు రక్తదానం చేశారు.. వారికి కృతజ్ఞతలు తెలుపుతూ వారికి కలెక్టర్ జిల్లా సర్టిఫికెట్ లు అందచేశారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా.శాంతి కళ, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డా కేజీ గోవిందరెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ కర్నూల్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ ట్రెజరర్ రఘునాథ్ రెడ్డి, మాజీ చైర్మన్ శ్రీనివాసులు, కమిటీ మెంబర్లు, అరుణ, మధుసూదన,ప్రభాకర్ రెడ్డి, నరసింహ, భీమా శంకర్ రెడ్డి, ఎం జె.బాబురాజు, కె.వి సుబ్బారెడ్డి, మీనాక్షి, సెక్రటరీ వెంకట కృష్ణుడు, మెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉద్యోగాలు ఇప్పిస్తాం



## పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్








కర్నూలు రూరల్ జూన్ 14 యువతరం న్యూస్: రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం జిల్లా కు పరిశ్రమలు తీసుకుని రావడానికి, విధ్యాభివృద్ధికి చాలా కృషి చేస్తున్నదని పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్ పేర్కొన్నారు. శనివారం ఉదయం కర్నూలు పట్టణ ఉస్మానియా కాలేజీ ఆవరణలో నిర్మించిన రాష్ట్రీయ ఉచ్ఛతర శిక్ష అభియాన్ ( రూసా ) ఆధ్వర్యంలో ఒక కోటి రూపాయలతో నిర్మించిన అదనపు తరగతుల భవనాన్ని ప్రారంభించిన రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్. ఈ కార్యక్రమంలో ఎంపీ బస్తిపాటి నాగరాజు ,మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాలేజీ విద్యార్థులు మరియు సిబ్బందిని ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ...ఉస్మానియా కళాశాల పూర్వపు విద్యార్థి అయిన నేను రాష్ట్ర మంత్రిగా రూసా నిర్మించిన అదనపు తరగతుల భవనాలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కళాశాలలోని సిబ్బంది అందరితోనూ నాకు పరిచయాలు ఉన్నాయని తెలిపారు. ఈ కళాశాలలో చదువుకున్న వారిలో చాలామంది విదేశాల్లో స్థిరపడ్డారని , రాజకీయాల్లో కూడా బాగానే రాణిస్తున్నారని తెలిపారు. ఈ కళాశాలలో మంచి అనుభవం ఉన్న సిబ్బంది ఉన్నారని విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ బస్తిపాటి నాగరాజును ఉద్దేశించి లెక్చరర్ గా అనుభవం ఉన్న మీరు ఈ కాలేజీ విద్యార్థులకు లెక్చరర్ గా మరియు మెంబర్ ఆఫ్ పార్లమెంట్ గా ఉన్న మీ అనుభవాన్ని విద్యార్థులతో పంచుకోవాలని మంత్రి కోరారు .2018 వ సంవత్సరం లో మొదలుపెట్టిన ఈ భవనాలను రాష్ట్ర ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కాలంలో ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ నిర్మాణ పనులని కూడా పూర్తి చేస్తామని తెలియజేశారు .గత ప్రభుత్వ ఐదు సంవత్సరాల కాలంలో అభివృద్ధి జరగలేదని తెలియజేశారు. జిల్లాలో పరిశ్రమలను తీసుకుని వచ్చి యువతకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత మంత్రిగా నేను తీసుకుంటున్నానని , కావున విద్యార్థులు మీరు చదివిన , చదువుతున్న డిగ్రీలతో పాటు అదనంగా ఉద్యోగం సాధించటానికి అవసరమైన విజ్ఞానాన్ని సమపార్జించు కోవాలని కోరారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల సంక్షేమం కొరకు చాలా కార్యక్రమాలు చేపడుతున్నారని కొనియాడారు. ఈ కూటమి ప్రభుత్వం అన్ని రకాలుగా విద్యార్థులకు మేలు చేసే కార్యక్రమాలు నిర్ణయాలు తీసుకుంటూ ఉండదని తెలిపారు. స్థానిక ప్రజల కోరిక మేరకు ఉస్మానియా కళాశాలలో వాకింగ్ ట్రాక్ నిర్మించే చర్యలు తీసుకుంటామని మంత్రి తెలియజేశారు. కర్నూలు పాతబస్తీలో రోడ్లు ఇరుకుగా ఉన్నాయని కావున స్థానిక ప్రజలు రోడ్లు వెడల్పు చేయటానికి సహకరించాలని ఈ సందర్భంగా మంత్రి కోరారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ రూసా నిధులతో అదనపు తరగతుల నిర్మాణాలకు ప్రారంభోత్సవం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కర్నూలు పర్యటనకు వచ్చినప్పుడు డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ స్థలాలను చూపించి వాటి నిర్మాణాలను త్వరగా పూర్తిచేసే చర్యలు తీసుకోవాలని కోరామని తెలియజేశారు. ఉస్మానియా కాలేజీ తో నాకు చాలా అనుబంధం ఉన్నదని ఎంపీ తెలుపుతూ తాను 1994-96 సంవత్సరాల లో ఎంఎస్సీ, బీఈడీ పరీక్షలు ఈ కళాశాలలోనే రాయడం జరిగిందని తెలియజేశారు .ఈ కళాశాల విద్యార్థి ఆయన మంత్రి భరత్ ఈ కళాశాల లో అదనపు భవనాలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ స్థానిక ప్రజల కోరిక మేరకు ఉస్మానియా కాలేజీ లో వాకింగ్ ట్రాక్ కు చర్యలు తీసుకుంటామని అలాగే ట్రాఫిక్ అంతరాయం లేకుండా రోడ్ల వెడల్పు చేసే కార్యక్రమాలు చేపడతామని అందుకు ప్రజలు సహకరించాలని కోరారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మరియు కరస్పాండెంట్లు మాట్లాడుతూ... 1992 బ్యాచ్ ఉస్మానియా కాలేజీ విద్యార్థి అయిన టిజి .భరత్ మంత్రిగా కళాశాలకు రావడం అదనపు భవనాలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి టి జీ .భరత్ మరియు ఎంపీ బస్తిపాటి నాగరాజును ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు , మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు , కాలేజీ ప్రిన్సిపల్ ఎస్ ఎస్ ముజామిల్, సెక్రటరీ మరియు కరస్పాండెంట్ ఆజ్రా జావేద్, రూస ఇంచార్జ్ డాక్టర్ ఎస్. గజని,కార్పొరేటర్ పరమేష్ , కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## మలేరియా మహోత్సవాలలో భాగంగా ప్రత్యేక ర్యాలీ

బుక్కరాయసముద్రం జూన్ 14 యువతరం న్యూస్: బుక్కరాయసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఉన్న బుక్కరాయసముద్రం ఒకటవ సచివాలయం నందు పంచాయత్ ఆఫీస్ దగ్గర మలేరియా మాసోత్సవలు లో భాగంగా ప్రత్యేక ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ గారు మాట్లాడుతూ జూన్ నెల నుంచి డిసెంబర్ నెల వరకు వర్షాలు వచ్చే కాలం గనుక కలుషిత నీరు మరియు మంచినీటిలో పెరిగే దోమలపై ప్రజలకు అవగాహన ఉండాలని వారు తెలియజేశారు. మంచినీటిలో పెరిగే దోమల వల్ల డెంగ్యూ జ్వరాలు వచ్చే అవకాశం ఉందని, అలాగే మురికిని నీటిలో, మరియు ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో పెరిగే దోమల వల్ల మలేరియా జ్వరాలు వస్తాయని, ఇంటి పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం వల్ల వైరల్ ఫీవర్స్ వచ్చే అవకాశం ఉందని, కావున ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే పాటించి, ఇంటి పరిసరాలలో ఉన్న పాత టైర్లు, పాత టెంకాయ చిప్పలు, పాత కూలర్లలో నీరు నిలువ లేకుండా చూసుకోవాలని వారు తెలియజేశారు. దోమలను లార్వాదశలో అరికట్టడం ద్వారా దోమల వృద్ధిని గణనీయంగా తగ్గించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ తెహర్నిశ, సిహెచ్ఓ మోహన్ రావు, పీహెచ్ న్ చెన్నమ్మ, మేజర్ పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసులు, హెల్త్ అసిస్టెంట్ ధనుంజయ శివానంద, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ యామిని, మణి, మహిళా ఆరోగ్య కార్యకర్తలు అంజనమ్మ, రమాదేవి, నాగేంద్రమ్మ, ఆశా కార్యకర్తలు లక్ష్మీదేవి, వాణి. సచివాలయ వారి ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికులు ప్రజలు పాల్గొన్నారు.

## యోగాంధ్ర మహోత్సవాలలో భాగంగా పసుపల గ్రామంలో యోగా కార్యక్రమం





కర్నూలు టౌన్ జూన్ 14 యువతరం న్యూస్: యోగాంధ్ర మాసోత్సవాలలో ( 21.05.2025 నుండి 21.06.2025 ) భాగంగా పసుపుల గ్రామం లో ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమం నందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి. శాంతికళ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 21 వ తేదీన "అంతర్జాతీయ యోగా దినోత్సవం"జరుపుకొంటున్నామని వారు తెలిపారు. ఈ సంవత్సరం 21.05.2025 నుండి 21.06.2025 వరకు యోగాంధ్ర మాసోత్సవాలు జరుపుకొంటున్నామని తెలిపారు. ఈరోజు యోగా ట్రయల్ రన్ నిర్వహించినట్లు వారు తెలిపారు. యోగా అనునది సంస్కృత పదం నుండి వచ్చిన " మనస్సు మరియు శరీరం కలయిక" అని అర్థం , కావున యోగాసనాలు చేయటం ద్వారా శారీరక, మానసిక మరియు ఆద్యాత్మిక ఆరోగ్యం కలుగునని అంతేకాకుండా మానసిక వత్తిడి , ఆందోళన తగ్గుతుందని తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరు క్రమంతప్పక యోగాసనాలు చేస్తూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవాలని పిలుపునిచ్చారు. 21.06.2025 వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ మీ సమీపం లో నిర్వహించబోవు యోగా కార్య క్రమం నందు పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఎం ఎల్ ఎచ్ పి. లు మరియు ఎఎన్ఎం. లు హెల్త్ అండ్ వేల్నేస్ సెంటర్లు మరియు విలేజ్ హెల్త్ క్లినిక్ లలో ప్రజలచే యోగా కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు ,అలాగే పాటశాలలో ప్రార్ధన సమయం లో విద్యార్థులకు యోగా గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమములో డీపీఎంవో డాక్టర్ ఉమా, డెమో శ్రీనివాసులు శెట్టి , గ్రామ సర్పంచ్ సుశీలమ్మ , పంచాయతి సెక్రటరీ హేమంత్ కుమార్ రెడ్డి . విఆర్ఒ లు సరస్వతి , మద్దిలేటి , ఎచ్ ఎం విజయమ్మ , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఆరోగ్య కార్యకర్తలు , ఆశా కార్యకర్తలు ,అంగన్వాడి కార్యకర్తలు, విద్యార్థులు మరియు గ్రామప్రజలు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ సిబ్బంది న్యాయమైన డిమాండ్ లను ప్రభుత్వం పరిష్కరించాలి

### కర్నూలు జిల్లా మాజీ కేడీసీసీ.అధ్యక్షురాలు ఎస్వీ విజయ మనోహరి





కర్నూల్ ప్రతినిధి జూన్ 14 యువతరం న్యూస్: కర్నూల్ నగర పాలక సంస్థ లో పని చేస్తున్న ఇంజనీరింగ్ సిబ్బంది నిరసన కార్యక్రమము లో కర్నూలు జిల్లా మాజీ కేడీసీసీ అధ్యక్షురాలు ఎస్వీ విజయ మనోహరి సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఇంజనీరింగ్ సిబ్బంది చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నారని జీతాలు పెంచి అదేవిధంగా ఇతర తాత్కాలిక సిబ్బందికి లభిస్తున్నట్లు సంక్షేమ పథకాల కూడా అర్హులను చేయాలని కోరారు. ప్రభుత్వం ఇంజనీరింగ్ సిబ్బందిని మరియు శానిటేషన్ వర్కర్స్ పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించరాదని ఇతర సిబ్బందికి లభించే విధంగా 69 రోజుల సెలవును కూడా మంజూరు చేయాలని ఉద్యోగంలో మరణించిన వారి కుటుంబాల కు పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు వైఎస్ఆర్సిపి పార్టీ అండగా నిలుస్తుందని వారికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 43 వ కార్పొరేటర్ మునియమ్మ, మల్లి, ఎస్. టి. బాబు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

### కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్

### జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్





కర్నూలు క్రైమ్ జూన్ 14 యువతరం న్యూస్: ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ లు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్భంగా శనివారం జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.

## ప్రతిభ అవార్డ్ అందుకున్న కాంకర్ కళాశాల విద్యార్థి వంశి

ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి టీ.జి.భరత్

ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, ఇంచార్జి కలెక్టర్ డా.బి.నవ్య చేతుల మీదుగా అవార్డ్ ప్రదానం

ప్రత్యేకంగా అభినందించిన డి.ఐ.ఇ.ఒ సురేష్ బాబు

అవార్డ్ అందుకున్న విద్యార్థి వంశీని అభినందించిన కాంకర్ కళాశాలల చైర్మన్ కొంకతి వేణుగోపాల్








కర్నూలు విద్య జూన్ 14 యువతరం న్యూస్: ఇంటర్ 2025 ప్రతిభ అవార్డ్ కు కాంకర్ కళాశాల విద్యార్థి వంశి ఎన్నిక అయ్యాడని కాంకర్ కళాశాలల చైర్మన్ కొంకతి వేణుగోపాల్ పత్రికా ప్రకటనలో తెలియజేశారు. కర్నూలు నందు కోడుమూరు రోడ్ పుష్పరాజ్ ఫంక్షన్ హల్ నందు ఇంటర్ లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభ అవార్డ్ లు ప్రదానం చేయటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి టీ.జి.భరత్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, ఇంచార్జి కలెక్టర్ డా.బి.నవ్య హాజరయ్యారు. ఇంటర్ లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు వీరి చేతుల మీదుగా అవార్డ్స ప్రదానం చేయటం జరిగిందని అన్నారు.అంతే కాకుండా ప్రత్యేకంగా అభినందించిన డి.ఐ.ఇ.ఒ సురేష్ బాబు. అవార్డు అందుకున్న సందర్భంగా కాంకర్ కళాశాలలో విద్యార్థి వంశీని మరియు తన తల్లిని ఘనంగా సన్మానించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల చైర్మన్ కొంకతి వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు అవార్డ్స ప్రదానం చేయటం చాలా మంచి ఆలోచన అని విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. జనరల్ తో పాటు ఇంటర్ ఒకేషనల్ కు కూడా ప్రాధాన్యత ఇచ్చినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా అవార్డ్ అందుకున్న విద్యార్థి వంశీని అభినందించారు.కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# తల్లికి వందనం ప్రపంచ ప్రగతికి అభినంద



ఉత్తరాంధ్ర ప్రతినిధి జూన్ 14 యువతరం న్యూస్: తల్లికి వందనం ఫుల్ సక్సెస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జులై 1 వరకు ఇది మంచి ప్రభుత్వం సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రి లోకేష్ కి అభినందనలు చెబుతూ వేడుకలు విశాఖ 48 వ వార్డు జనసేన అధ్యక్షులు శ్రావణ్ కుమార్ ఉప్పులూరి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవాలంటీర్లు లేకుండా బటన్ నొక్కకుండా భారీ సభలు లేకుండా జనాన్ని తరలించకుండా పత్రికల్లో ఫుల్ పేజీ ప్రకటనలు ఇవ్వకుండా హోర్డింగులు ఫ్లెక్సీలు పెట్టకుండా ..ఏడాది నుంచి 64 లక్షల మందికి పింఛన్లు పెంచి పంపిణీ జూలై 5 నాటికి 67 లక్షల మంది విద్యార్థులకు (42 లక్షల మంది తల్లులకు) తల్లికి వందనం ఈ నెలాఖరుకి 45 లక్షల మంది రైతులకు అన్నదాతా సుఖీభవ ఏటా 10 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ దాదాపు ప్రతి కుటుంబానికి ఏదో ఒక లబ్ది ఉండొచ్చు గతంలో జగన్ హయాంలో కూడా ఇలా ఉన్నా అభివృద్ధి లేదు అనేది ప్రధాన మైనస్ ఇపుడు బాబు హయాంలో అభివృద్ధి తో పాటు సంక్షేమం ఇలా జనం బాబు పై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే దిశగా అడుగులు వేస్తున్నారని ఘంటాపదంగా చెప్పవచ్చు అని అన్నారు.

## బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి ఏసీబీ నోటీసులు

### ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు

### బి ఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకుల మరి లక్ష్మణ్ బాబు



ములుగు ప్రతినిధి జూన్ 14 యువతరం న్యూస్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుకు ఏసీబీ మరోసారి నోటీసులు ఇవ్వడాన్ని బి ఆర్ ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు తీవ్రంగా ఖండించారు,ఏసీబీ అధికారులు గతంలో ఒకసారి కేటీఆర్ ను సుదీర్ఘంగా విచారించి ఏమీ తేల్చలేకపోయిన సందర్భాన్ని కాకులమర్రి లక్ష్మణ్ బాబు గుర్తు చేశారు, ఫార్ములా-ఈ రేస్ సజావుగా సాగిందని, ఇందులో ఎలాంటి అక్రమాలు జరుగకున్నా, ఎటువంటి అవినీతి చోటుచేసుకోకున్నా కేటీఆర్ ను విచారించడం చట్ట వ్యతిరేకమని బి ఆర్ ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు, కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక హామీలను అమలుచేయలేక ప్రజల దృష్టి మళ్లించేందుకు ఇటువంటి కుయుక్తులు పన్నుతున్నదని వ్యాఖ్యానించారు,హైదరాబాద్లో ఫార్ములా-ఈ రేస్ నిర్వహించడం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో నగరానికి ప్రత్యేక పేరు ఖ్యాతి లభించి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు రావడానికి దోహదపడిందని కాకులమర్రి లక్ష్మణ్ బాబు వివరించారు, బీఆర్ఎస్ నాయకులు, ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నించే వారిపై అధికార పక్షం అక్రమ కేసులు బనాయిస్తూ,కక్షపూరిత రాజకీయాలకు పాల్పడడాన్ని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని బి ఆర్ ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు చెప్పారు,ఇటువంటి కుట్రలు, కుయుక్తులకు బీఆర్ఎస్ నాయకులు,శ్రేణులు ఎట్టి పరిస్థితుల్లోనూ భయపడబోరని బి ఆర్ ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు స్పష్టం చేశారు.

## శ్రీశైలం మహా పుణ్యక్షేత్రంలో

## అన్న ప్రసాద వితరణ పథకానికి విరాళం



శ్రీశైలం ప్రతినిధి జూన్ 14 యువతరం న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైల మహా క్షేత్రం నందు అన్న ప్రసాద పథకానికి విరాళాన్ని అందజేశారు. ఈ అన్న ప్రసాద పథకానికి విరాళం .రూ.1,00,116/-లను శ్రీ జె. నిరంజన మైసూరు కర్ణాటక వారు అందజేశారు. ఈ విరాళం మొత్తాన్ని పర్యవేక్షకులు ఎం. రవి కుమార్ కు అందజేయడం జరిగింది. దాతకు తగు రసీదు, ప్రసాదాలు, శేష వస్త్రం అందజేయబడ్డాయి.

## క్రీడాకారులు గెలుపు, ఓటమి లను సమానంగా తీసుకోవాలి

### డీ ఎస్ పి ప్రమోద్





ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 14 యువతరం న్యూస్: క్రీడాకారులు గెలుపు, ఓటమి లను సమానంగా తీసుకోవాలని ఆళ్లగడ్డ డీ ఎస్ పి ప్రమోద్ తెలిపారు. శనివారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో గ్రేటర్ రాయలసీమ బాల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డి.ఎస్.పి ప్రమోద్ ముఖ్య అతిధిగా హాజరై పోటీలాని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డ పట్టణంలో రాయలసీమ స్థాయిలో బాల్ బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించడం ఎంతో గర్వం గా వుందని తెలిపారు.

## డీఐ పిఆర్వో/ఏ.డి కు ఆత్మీయ వీడ్కోలు, సన్మానం

### బదిలీపై వెళ్తున్న డివిజనల్ పిఆర్వో, సీనియర్ అసిస్టెంట్ లకు వీడ్కోలు





బద్వేలు ప్రతినిధి జూన్ 14 యువతరం న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా డీఐపిఆర్వోగా బదిలీపై పుట్టపర్తికి వెళుతున్న.. వైఎస్ఆర్ కడప జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ డీఐపిఆర్వో పి. వేణుగోపాల్ రెడ్డిని ఆ శాఖ అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. కడప కాలెక్టరేట్ ప్రాంగణంలోని సమాచార పౌరసబంధాల శాఖ కార్యాలయంలో.. డీఐపిఆర్వోగా పనిచేసి సత్యసాయి జిల్లాకు బదిలీపై పి. వేణుగోపాల్ రెడ్డికి, డివిజనల్ పిఆర్వో మస్తాన్ సాహెబ్ లకు, అన్నమయ్య జిల్లాకు బదిలీపై వెళ్తున్న సీనియర్ అసిస్టెంట్ జయశాంత శరీఫా లకు ఆ కార్యాలయ అధికారులు, సిబ్బంది ఘనంగా ఆత్మీయ వీడుకోలు సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆయనకు పుష్పగుచ్చాలు అందించి దుశ్శాలువ, జ్ఞాపికలతో సన్మానించారు.ఈ సందర్భంగా.. పలువురు అధికారులు, సిబ్బంది వారి మనోభావాలను వ్యక్తం చేస్తూ బదిలీ అయిన వారితో వారికి విధి నిర్వహణలో వారితో అనుభవాలు, అనుబంధాన్ని వ్యక్తం చేశారు. ఎలాంటి విమర్శలు, వివాదాలకు తావు లేకుండా.. శాఖాధిపతిగా డీఐ పిఆర్వో వేణుగోపాల్ రెడ్డి చేసిన సేవలు, డివిజనల్ పిఆర్వోగా మస్తాన్ సాహెబ్, సీనియర్ అసిస్టెంట్ జయశాంత శరీఫా లు విధుల్లో చేసిన సేవలను కొనియాడారు. బదిలీపై వెళుతున్న ప్రాంతాల్లో విధుల్లో అత్యున్నత సేవలను అందించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా డీఐపిఆర్వో వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. కడప కార్యాలయంలో విధి నిర్వహణలో సహాయ సహకారాలు అందించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు. మీ అందరి సహకారం, సమన్వయంతో ఇంతకాలం.. ఎలాంటి ఇబ్బందులు లేకుండా తన అధికార విధులను నిర్వర్తించగలిగానన్నారు. ప్రతి అధికారికి బదిలీ అనేది సర్వ సాధారణమే అయినా.. ఇన్ని సంవత్సరాల పాటు ఈ కార్యాలయంలో అందరితో కలిసి పనిచేసిన అనుభవం ఒక కుటుంబ వాతావరణాన్ని తలపించిందన్నారు. ఈ ప్రాంత వాతావరణం, ఇక్కడి మీడియా మిత్రుల అభిమానం, అధికారులు సిబ్బంది సమన్వయ సహకారం.. తనకు ఎప్పటికీ గుర్తుండిపోతాయన్నారు. ఈ సందర్భంగా డీఈఐఈ శ్రీనివాసరావు, డివిజనల్ పిఆర్వో సునీల్ సాగర్, పిఆర్వో రవికుమార్, ఏవీఎస్ నాగయ్య, రికార్డ్ అసిస్టెంట్ ఈశ్వరయ్య,ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు, టైపిస్టులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పదవులు రాక పరేషాన్ అవుతున్న కాంగ్రెస్ నాయకులు

కష్టపడ్డ వారికి పదవులు ఇస్తామన్న ద

సీఎం రేవంత్ రెడ్డి మాట నిలుపుకుంటారాలి ?

దాదాపు 30 సంవత్సరాల నుండి

జండా మోసిన నాయకులకు గుర్తింపు లేదా?

గోడలకు రాత రాసి. పోస్టర్లును అతికించి

జెండాను బట్టి జై కొట్టిన నాయకుల పరిస్థితి ఏంటి?

అయోమయంలో కామారెడ్డి కాంగ్రెస్ నాయకులు

హై కమాండ్ డబ్బు ఉన్నవారికి ప్రాధాన్యత పదవులు ఇస్తుందా...

10 సంవత్సరాలు అధికారంలో

లేకున్నా నాయకుల పరిస్థితి ఏంది..



కామారెడ్డి ప్రతినిధి జూన్ 14 యువతరం న్యూస్: కామారెడ్డి జిల్లా పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పదవులు లేక మరియు పనులు లేక అయోమయంలో ఉన్నారు. నేడు కాంగ్రెస్ నాయకుల పరిస్థితి కనీసం డ్రగ్లింగ్ లేకుండా ఇస్త్రీ బట్టలు వేసుకోవడానికి ఇబ్బందికరంగా మారిందని నాయకులు వాపోతున్నారు. మరియు మాకు సీనియర్లను గుర్తించినప్పుడు 40 సంవత్సరాల నుండి పార్టీకి వెన్నంటి ఉంది పార్టీయే మాకు ఆదర్శం పార్టీ చెప్పిన విధంగా కామారెడ్డి చెప్పిన విధంగా నడుచుకున్నటువంటి మమ్ముల్ని ఎవరు గుర్తిస్తారు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.?జెండాలు మార్చిన వారికి చక చక పదవులు వస్తున్నాయి మరియు జెండాలు మోసిన వారికి పదవులు రావడం లేదు. ఇదేమీ న్యాయం? నక్సల్స్ పీరియడ్లు లో పనిచేసినటువంటి కాంగ్రెస్ నాయకులు మరియు నక్సల్స్ తో దెబ్బతిన్నటువంటి మరియు బాంబ్ బ్లాస్ట్ దెబ్బతిన్న వంటి నాయకులు మరియు అలాగే అధికారంలో లేనప్పుడు ప్రతిపక్షాలతో కేసుల్లో జైల్లో పెట్టినటువంటి నాయకుల ఆవేదన అంతా ఇంత కాదు. కామారెడ్డి జిల్లా మరియు పట్టణ కాంగ్రెస్ వివిధ రకాల పోస్టులు అనుభవిస్తున్నటువంటి నాయకులు కూడా అసంతృప్తితో ఉన్నారు. నామినేటెడ్ పదవులు లేకున్నా కనీసం కాంగ్రెస్ పార్టీలో రాష్ట్రస్థాయి నుంచి జిల్లా స్థాయి మండల స్థాయి వరకు కూడా జెండాను మోసిన కార్యకర్తకు గుర్తింపు లేకుండా పోతుందని కాంగ్రెస్ నాయకులు నారాజు అవుతున్నారు. పెద్దాయనను కాదని హైదరాబాద్కు వెళ్ళితే అక్కడ పెద్దాయనను కాదని మేము ఏమి చేయలేము అనే పరిస్థితి గాంధీభవంలో నెలకొంది మరియు పదవి కోసం ఎవరిని అడగాలి ఎవరి దగ్గరికి వెళ్ళాలి ఏమి చేయాలో అయోమయంలో సీనియర్ కార్యకర్తలు మరియు సెకండ్ క్యాడర్ కు సంబంధించిన ఎంపీటీసీలు జడ్పీటీసీలు కౌన్సిలర్లు సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారం లేనప్పుడు జెండాలు మోయడానికి దిక్కులేని వారు. నేడు దిక్కు ముఖం లేని వారికి పిసిసి ఆఫీస్ నుంచి సీల్డ్ కవర్ రావడంతో సీనియర్ నాయకులు ఆగ్రహ జ్వాలలు వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కనీసం గుర్తింపైనా



ఉంటుందని గత పది సంవత్సరాల నుండి ఎదురు చూస్తున్నాం. ఇప్పుడైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చెప్పినట్టు కష్టపడ్డ కార్యకర్తకు కచ్చితంగా పదవి ఇస్తాము అని చెప్పిన మాట నిలబెట్టుకుంటారని కామారెడ్డి కాంగ్రెస్ పార్టీని కాపాడుకుంటారని సీనియర్ మరియు జూనియర్ వివిధ విభాగాల అధ్యక్షులు ఎదురుచూస్తున్నారు. ఏమైతుందో చూడాలి మరి మన కాంగ్రెస్ నాయకుల పరిస్థితి. పదవులు వస్తాయా లేదా ఇతర పార్టీలకు ప్రయాణం అవుతారా. ?

# యోగాంధ్రలో కేంద్ర సంస్థలు,

# పారిశ్రామిక సంస్థలు భాగస్వాములు కావాలి

### యోగపై సమాచారం ఇచ్చేందుకు హెల్ప్ డెస్క్

### ఏర్పాటు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

### యోగ ఆంధ్ర మన ఆంధ్ర 48 వ వార్డు జనసేన


### అధ్యక్షులు శ్రవణ్ కుమార్

ఉత్తరాంధ్ర ప్రతినిధి జూన్ 14 యువతరం న్యూస్: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21వ తేదీన నగరంలో భారత ప్రధానమంత్రి నరేంద్రమోడి పాల్గొనే యోగా కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ సంస్థలు, పారిశ్రామిక సంస్థలు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు. ఆయా సంస్థల నుంచి పెద్ద ఎత్తున ఉద్యోగులు, విద్యా సంస్థల్లోని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. నగరంలోని కేంద్ర ప్రభుత్వ, పారిశ్రామిక సంస్థల ప్రతినిధులతో యోగాంధ్ర కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ శనివారం కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. తమ సంస్థల తరపున యోగా దినోత్సవంలో ఎందరు, ఏయే ప్రదేశాల్లో పాల్గొంటారనే సమాచారాన్ని జిల్లా యంత్రాంగానికి అందజేయాలని కోరారు. అన్ని కేంద్ర సంస్థలు, పరిశ్రమలు తమ పరిధిలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించాలన్నారు. తమ సంస్థల ఆవరణల్లో అందుబాటులో ఉన్న ప్రదేశాల్లో యోగ దినోత్సవం నిర్వహిస్తున్నామని పోర్టు ట్రస్టు, స్టీల్ ప్లాంటు, హెచ్.పి.సి.ఎల్., కోరమాండల్, దివీస్, ఐ.ఐ.ఎం., రైల్వే ప్రతినిధులు తెలిపారు. యోగా దినోత్సవంలో పాల్గొనే వారందరికీ టీ షర్టులు, మేట్లు జిల్లా యంత్రాంగం తరపున అందజేస్తామని కలెక్టర్ చెప్పారు.యోగ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన వారికి మరుగుదొడ్లు అందుబాటులో వుండేందుకు వీలుగా బీచ్ రోడ్డులో వున్న రెస్టారెంట్లు, హోటళ్ల యాజమాన్యాలతో మాట్లాడి ఆరోజుకు ప్రజలు వినియోగించేందుకు అనుమతించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వాణిజ్య పన్నులు, ఆహార భద్రత శాఖల అధికారులను ఆదేశించారు.యోగ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారికి అవసరమైన సమాచారం అందజేసేందుకు సాగరిక కమాండ్ కంట్రోల్ సెంటర్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తున్నామని, దీనిపై సమాచారం కోసం ఈ హెల్ప్ డెస్క్ కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చన్నారు. 0891-2942015, 2942040, 2942044, 2942055 ల్యాండ్ లైన్ నెంబర్లకు ఫోన్ చేస్తే సమాచారం అందజేస్తారని పేర్కొన్నారు. ఈ విషయంపై స్పందించిన 48వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ ఉప్పులూరి స్పందిస్తూ బృహత్కరమైన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ అన్ని వేల అన్ని విధాల దేశ ప్రగతి కొరకు అభ్యున్నతి కొరకు ముందు ఉంటామని తెలియజేశారు




ఈ కార్యక్రమంలో జన సేన నాయకులు ప్రతాప్, దుర్గాప్రసాద్, కడవల పైడి రాజు, శివ కుమార్,రాజేష్,మరియు టీడీపీ నాయకులు బీజేపీ నాయకులు తో పాటు 48 వ వార్డ్ లో ఉన్న అన్ని సచివాలయం సిబ్బంది అందరు పాల్గొనడం జరిగింది48 వ వార్డ్ జనసేన పార్టీఅధ్యక్షులు శ్రవణ్ కుమార్ ఉప్పులూరి మరియు జన సేన నాయకులు ప్రతాప్, దుర్గాప్రసాద్, కడవల పైడి రాజు, శివ కుమార్,రాజేష్,మరియు టీడీపీ నాయకులు బీజేపీ నాయకులు తో పాటు 48 వ వార్డ్ లో ఉన్న అన్ని సచివాలయం సిబ్బంది అందరు పాల్గొనడం జరిగింది.


# నాన్న ఎందుకో వెనకబడ్డాడు



### నాన్నంటే నమ్మకం.నాన్నంటే భరోసా.నాన్నంటే ధైర్యం.నాన్నంటే బాధ్యత

అనంతపురం జూన్ 14 ప్రతినిధి యువతరం న్యూస్: అంతటి గొప్పతనమున్న నాన్న గురించి మనం మాట్లాడుకునే మాటలు మాత్రం చాలా తక్కువతల్లి ప్రేమను అందరూ గొప్పగా కొనియాడతారు. కానీ నాన్న ప్రేమ గురించి చెప్పడానికి, ఆయనతో అనుబంధాన్ని వ్యక్తపరచడానికి ఎందుకో తడబడతారు అది భయమో , ప్రేమో తెలియని స్థితినాన్న ప్రేమ మాటల్లో కాదు, మౌనంలో వ్యక్తమవుతుంది.నవమాసాలు మోసి కన్న తల్లి రుణం తీర్చుకోలేనిది ,అలాగే జీవితాంతం మన కోసం తన కలల్ని త్యజించి, మన కలల కోసం పోరాడే నాన్న కూడా అంతే గొప్పవాడు అందుకే ప్రతి సంవత్సరం జూన్ మూడవ ఆదివారంఒక స్నేహితుడిగా ,మార్గదర్శకుడిగా, మన జీవితంలో నిలిచే అద్భుత వ్యక్తికి గుర్తుగాఫాదర్స్ డే ని జరుపుకుంటాంఅమ్మ నిన్ను ఈ లోకానికి పరిచయం చేస్తుంది నాన్న ఈ లోకాన్ని నీకు పరిచయం చేస్తాడు

### నాన్న ప్రేమ - మౌనానికి మరో పేరు



తల్లి ప్రేమను గుండెతో చూస్తా కానీ నాన్న ప్రేమను మనసుతో అనుభవిస్తాం నాన్న కోపంలో చులకన కాదు బాధ్యత ఉంటుంది. ఆయన మౌనంలో నిర్లక్ష్యం కాదు అపారమైన ప్రేమ దాగి ఉంటుంది.తన కలల్ని పక్కనపెట్టిమన కలల కోసం నిత్యం శ్రమించేవాడు నాన్న ఓ అనారోగ్యంతో ఉన్నా పని చేయడం ఆపడు. బాధలో ఉన్నా బాధ్యతను మరువడు. పనికిసెలవు లేదు, ప్రేమకు అంతు లేదు పిల్లల భవిష్యత్తు కోసం రోజూ పోరాడుతూనే ఉంటాడు. పిల్లల ఎదుగుదలే అతని గమ్యం.వారే అతని ఆశలు, వారే అతని ఆయుష్షు. తన విజయాలకన్నా పిల్లల విజయాలకే ఎక్కువ ఆనందించేవాడు నాన్న. నీ విజయాల వెనుక నిలిచే నిశ్శబ్ద శక్తి పేరు లేని వెలుగు, మాటలేని మౌనం గుర్తింపు లేకపోయినా, పురస్కారాలు రాకపోయినా నీ జీవితాన్ని నిర్మించిన శిల్పి ఆయనే.వేరులా కనిపించకుండా,చెట్టు నిలబడేలా చేసే శక్తిలా వుంటాడు నాన్న నాన్న వున్నప్పుడు విలువ తెలియదు, కానీ లేకపోవడం మాత్రం తట్టుకోలేము.నాన్న వెనకపడలేదు - మనమే ముందుకెళ్లి ఆయనను వెనకబడేలా చేసాం.ఆయన తన త్యాగాల గురించి చెప్పడు.తన ప్రేమను బయటకు చూపడు.కానీ ప్రతిరోజూ మన కలల కోసం కష్టపడతాడు.

### నిజమైన హీరో - నాన్న

ఆయన మాటల్లో ప్రేమ ఉంటుంది, ఆయన కోపంలో బాధ్యత



ఉంటుంది,ఆయన మౌనంలో త్యాగం ఉంటుంది, ఆయన ప్రతి ఆలోచనలో మన భవిష్యత్తు ఉంటుంది.

### తల్లిదండ్రుల ప్రేమ - మానవతకు ప్రతిబింబం

తల్లిదండ్రులు చిన్నతనం నుంచి పిల్లలను అల్లారు ముద్దుగా పెంచి, వారి కోసం అన్నిరకాల త్యాగాలు చేస్తారు.వారు కలలు కనేది తమ కోసం కాదు పిల్లల భవిష్యత్తు కోసం.తమ జీవితాన్ని అర్పించిన తల్లిదండ్రులకు, మనం జీవితాంతం ప్రేమతో, గౌరవంతో తోడుగా ఉండటం బాధ్యత మాత్రమే కాదు %-% అది వారి ఋణం తీర్చుకోవడం కూడా వారిని నిర్లక్ష్యం చేయడం కేవలం నైతిక లోపం మాత్రమే కాదుఅది మనిషితనానికే మాయని మచ్చ. నాన్నంటే గుర్తుచేసుకునే జ్ఞాపకం కాదు ఎల్లప్పుడూ గుర్తుండే గమ్యం, ఆ గమ్యాన్ని చేర్చే మార్గం

**హ్యాపీ ఫాదర్స్ డే**

**జి. అజయ్ కుమార్**



# పోలీస్ శాఖ వారి

# విజ్ఞప్తి విధిగా హెల్మెట్ ధరించండి

ములుగు ప్రతినిధి జూన్ 14 యువతరం న్యూస్: ములుగు జిల్లా పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి పేరూరు, ధర్మారం, అయ్యవారిపేట, కృష్ణాపురం, టేకులగూడం, చంద్రుపట్ల గ్రామాలలోని ప్రజలకు పేరూరు పోలీస్ వారి విజ్ఞప్తి హెచ్చరిక, రేపటి నుండి ఆయా గ్రామాల ప్రజలు తమ ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పని సరిగా హెల్మట్ తప్పనిసరిగా ధరించవలెను,ట్రిపుల్ రైడ్ (ఒకే ద్విచక్ర వాహనం పైన ముగ్గురు వ్యక్తులు)ప్రయాణించరాదు,అలాగే వాహనాలు కు సంబందించిన పేపర్స్ (ఇన్సూరెన్స్ డ్రైవర్ లైసెన్సు వాహన లైసెన్స్ )తప్పని సరిగా కలిగి ఉండవలెను,రేపటి నుండి అనగా ఆదివారం నుండి స్పెషల్ డ్రైవ్ కండక్ట్ చేసి హెల్మట్ లేని వాహనాలను సీజ్ చేసి ఫైన్ వేయబడును అందరు గమనించగలరుఅని పేరు ఎస్సై కృష్ణ ప్రసాద్ తెలిపారు.

# మా భూమిని సర్వే చేయాలంటే కాసులు ఇవ్వాల్సిందే అంటున్న మండల సర్వేయర్ పై ఆగ్రహించిన రైతులు







**డోన్ మండల సర్వేయార్ జగదీష్ లంచాల అవినీతికి కి ఆధికారులు ముగింపు పలికేనా???**

**ప్రభుత్వం ఇస్తున్న జీతాలు చాలక రెవెన్యూ అధికారులు కాసులకు అమ్ముడుపోయి పొలాలను ఇతరులకు కట్టబెడుతున్నారంటూ రైతుల ఆవేదన**

**డోన్ మండలంలో ఇంతటి తథాంగం నడుస్తున్న ఈ అవినీతి అధికారుల వైపు కన్నెత్తి చూడని ఉన్నత స్థాయి అధికారులు**

**ఈ అవినీతి అధికారుల లంచాలకు ముగింపు పలికి రైతులకు న్యాయం జరిగేనా???**

డోన్ ప్రతినిధి జూన్ 14 యువతరం న్యూస్: మా పొలాలపై ప్రభుత్వానికి సర్వే చేయాలంటూ ఎన్నోసార్లు చలానా కట్టిన సర్వేకు రాకుండా డబ్బులు ఇస్తే సర్వేకు వస్తానంటున్న మండల సర్వేయార్ జగదీష్ ప్రభుత్వ సర్వే లాగా పని చేయకుండా డబ్బులు ఇచ్చే బడా నేతలకు వత్తాసు పలుకుతూ పొలాలను తారుమారు చేస్తూ అసలైన రైతులకు అన్యాయం చేస్తున్నాడని అతనిపై చర్యలు తీసుకోవాలని రైతులు జిల్లా సర్వే అధికారీ జయరాజ్ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే డోన్ మండలానికి చెందిన రైతులు యువరాజ్,రాముడు,చిన్న మల్కాపురం సుబ్బయ్య వారు చెప్పిన వివరాల ప్రకారం మా పొలంకు ప్రభుత్వ చలానాలు కట్టి సర్వే చేయమంటే డోన్ మండల సర్వేయార్ జగదీష్ మా దగ్గర ఒక్కొక్కరి దగ్గర ఒక రేటు అడుగుతూ డబ్బులు ఇస్తే మీ పొలంను సర్వే చేసి పై అధికారులకు నివేదిక అందజేస్తానని డబ్బులు ఇవ్వకపోతే నేను సర్వే చేయనని చెబుతున్నాడని ఆ డబ్బులు ఇవ్వలేని కారణంగా అతను మా పొలాలను వేరే వారి పేరు మీద ఆన్లైన్లో ఎక్కించి మా పొలాలను మాకు లేకుండా చేశాడని పై అధికారులు సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని మేము జిల్లా సర్వేర్ కు మా యొక్క పొలానికి సంబంధించిన పత్రాలను ఆయనకు అందించి న్యాయం చేయాలని తెలిపినట్లు తెలిపారు.డిప్యూటేషన్ పై వచ్చి రెవిన్యూ శాఖకు అంతా తనై నడిపిస్తున్న మండల సర్వేయర్ జగదీష్ డిప్యూటేషన్ పైన డోన్ రెవెన్యూ మండల సర్వేయర్ గా గత వైసిపి ప్రభుత్వంలో నియమితులై ఎంతోమంది బడా రాజకీయ నేతలకు ప్రభుత్వ భూములను వారికి ముట్ట గట్టి వారి నుండి కొన్ని లక్షల రూపాయల సొమ్మును తన జేబులో వేసుకొని ప్రభుత్వ భూములను ఇతరుల పేరిట మార్చడమే కాక రిజిస్ట్రేషన్ చేసిన పట్టాలను కూడా ఇతరులకు మాఫీ చేశాడని ఆరోపణలు ఈయనపై ఎన్నో ఉన్న చర్యలు మాత్రం శూన్యం.ఎందుకంటే జిల్లా స్థాయి సర్వేయర్ మండల స్థాయి సర్వేర్ ఓకే సామాజిక వర్గం కావడంతో ఈయన రైతులు,రాజకీయ బడా నేతల నుండి డబ్బులు వసూలు చేస్తున్న ఆయన అవినీతి కలెక్షన్లకు అడ్డు అదుపు లేకుండా పోయిందని ప్రజలు గుసగుసలాడుతున్నారు.

## ప్రభుత్వ చలానాలతో కట్టే సర్వేకు ఈయన వెళ్ళడా?

డోన్ మండలంలో రైతులు ప్రభుత్వానికి చలానాలు కట్టి మా పొలాలు సర్వే చేయాలని సర్వేర్ కు చెబితే ఆయన ఆ మాటను పట్టించుకాకుండా నీ దిక్కు ఉన్న చోట చెప్పుకో నేను చేసే పని ఇంతే అంటూ సమాధానం చెబుతున్న చేసేదేమీ లేక పదేపదే మేము ప్రభుత్వానికి చలానాలు కట్టుకుంటూ మా బాధలను ఎవరికి చెప్పాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నామంటూ రైతులు తమ బాధను బయట చెప్పుకుంటడం గమనార్హం.

## నేను మీ సర్వే చేయాలంటే కింది స్థాయి నుండి పై స్థాయి అధికారులకు ఎంతో కొంచెం డబ్బు ముట్ట చెప్పాలయ్యా??!!!

మీరు మీ పొలాలకు సర్వే చేయాలని చలానాలు ప్రభుత్వానికి కట్టినంత మాత్రాన ఆ పని త్వరగా జరగదని మీరు నాకు ఎకరాకు నేను చెప్పినంత ఇస్తే మీ సర్వేను త్వరగా పూర్తి చేస్తానని ఆ మొత్తం సొమ్ము నేను తీసుకోకుండా దానిలో కొంచెం కింది స్థాయి నుంచి పై స్థాయి అధికారి వరకు ఇవ్వాలని ఆయన ముకుమ్మడిగా చెబుతున్నారని రైతులు వాపోతుండడం ఇక్కడ జరుగుతున్న




అవినీతికి అద్ధం పడుతుండటం గమనార్హం.

## సారు గారి రూటే సపరేటు ఆయన ఆఫీసుకు వచ్చేది ఎప్పుడో పోయేది ఎప్పుడో ఆయన జాడ కోసం దిక్కుతోచని స్థితిలో రైతులు!!

డోన్ మండల సర్వేయర్ గా డిప్యూటేషన్ పై జగదీష్ చార్జ్ తీసుకున్న రోజు నుండి ఆయన ఆఫీసుకు వచ్చిన దాఖలాలు ఎప్పుడో ఆయనకు ఫోన్ చేస్తే ఫోన్ ఎత్తిన రోజు ఒక్కటి కూడా ఉండదని ఆయన ఎక్కడ ఉంటాడో ఆయన జాడ కూడా ఎవరికి తెలియదని మేము కట్టిన సర్వే డేటు అయిపోయిన మాకు కనపడడానీ ఈయన రాజకీయ నాయకుడా?? లేక ప్రభుత్వ అధికార రాజకీయ నాయకుడిలా ప్రవర్తిస్తూ మాకు తలనొప్పిగా మారి మా పొలాలను నట్టేట ముంచుతూ ఆయన అవినీతితో జేబులు నింపుకుంటూ తిరుగుతున్నాడని ఇకనైనా ఈయన ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆయన తీసుకుంటున్న జీతానికి న్యాయం చేకూరేలా చూడాలని అలాగే ఆయన చేస్తున్న అవినీతిపై ఉన్నత స్థాయి విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ఉన్నత స్థాయి అధికారులను ప్రజలు వేడుకొంటుండడం గమనార్హం.

# పల్నాడు ప్రాంతంలో సినీ పరిశ్రమ అభివృద్ధి చేయాలి



మాచర్ల ప్రతినిధి జూన్ 14 యువతరం న్యూస్: వినుకొండ మాచర్ల గురజాల నియోజకవర్గం మెట్ట భూములు ఉన్నాయి ఎకరం రెండు లక్షల నుండి ఐదు లక్షల్లో ప్రైవేటు భూములు దొరుకుతాయి. మాచర్లకు నాగార్జునసాగర్ మధ్యలో వేలాది ప్రభుత్వ భూములు ఉన్నాయి ఈ ప్రభుత్వ భూములు సినీ స్టూడియోలకు కేటాయించితే సినీ పరిశ్రమలు వస్తుంది. సినీ కార్మికులకు నటీనటులకు నిర్మాత దర్శకుల గృహాలు నిర్మించుకొనుటకు ఉచితంగా స్థలాలు కేటాయించే అవకాశం ఉంది. పుష్కలంగా సాగర్ కుడి కాలం నుండి ఏర్పాటు చేయవచ్చు నీటి వసతి ఉంది. పర్యాట రంగానికి ప్రభుత్వం పారిశ్రామిక స్టేటస్ ఇచ్చింది. నాగార్జునసాగర్ ప్రపంచ పర్యాటక కేంద్రం త్వరలో సాగర్ లో విమానాశ్రమం నిర్మించబోతున్నారు. శ్రీకాళహస్తి నుండి గుంటూరు నుండి రైల్వే వసతి ఉన్నది. మాచర్ల నల్గొండ రైల్వే లైన్ నిర్మాణంలో భాగంగా నాగర్జున సాగర్ మీదుగా ఏర్పడుతుంది. కాబట్టి రవాణా వసతికి ఇబ్బంది ఉండదు ఎత్తిపోతల జలపాతం సుందరమైన దృశ్యం ఇక్కడ అనేక చిత్రాలు నిర్మించారు. అలాగనే అనుపు వద్ద బోట్ షికారుకు అనువైన సుందరమైన లొకేషన్ మాచర్లలో ప్రార్ధన చెన్నకేశవ స్వామి దేవాలయం ఉన్నది. వ్యవసాయ రంగంలో నాగార్జునసాగర్ కుడి కాలువ నీటితో వరి పండించే భూములు షూటింగ్ కు అనువైన ప్రాంతం చిత్ర పరిశ్రమకు కావలసిన భూములు కేటాయించితే పల్నాడు ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుంది ఇక్కడి యువతకు ఉపాధి దొరుకుతుంది కావున పరిశీలించవలసిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారిని కోరుతున్నాను. అమరావతి ఔటర్ రింగ్ రోడ్ పల్నాడు జిల్లా నుండి వెళ్తుంది, నాగార్జున సాగర్ కుడి కాలువ పల్నాడు ప్రాంతంలో నుండి వెళుతుంది. సువిశాలమైన నల్లమల అటవీ ప్రాంతం సినిమా షూటింగ్లకు చాలా అనువైనది ఇక్కడి పల్లెటోళ్ళ తండాలు 7080 దశకంలో ఉండి షూటింగ్లకు చాలా అనుకూలంగా ఉన్నాయి.

# ఒలింపిక్ పరుగులో పాల్గొందాం










**ఒలింపిక్ రన్ లోగో ను ఆవిష్కరించిన మాజీ మంత్రి కె. యి.ప్రభాకర్**

కర్నూలు క్రీడలు జూన్ 14 యువతరం న్యూస్: ప్రపంచ ఒలంపిక్ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ఒలింపిక్ సంఘం ఆదేశాల మేరకు జిల్లా ఒలంపిక్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీ సోమవారం కర్నూల్ నగరంలో ఒలంపిక్ డే రన్ నిర్వహించందుకు ఒలంపిక్ సంఘం చైర్మన్ కె.ఈ. ప్రభాకర్ నిర్ణయించారు, ఈ సందర్భంగా నగరంలోని కె.ఈ ప్లాజా లో ఏర్పాటు చేసిన ఒలంపిక్ రన్ లోగోను శనివారం ఆయన లాంఛనంగా ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా లో క్రీడా స్పూర్తి ని చాటెందుకు కర్నూలు లో ఒలంపిక్ పరుగు ను నిర్వహిస్తున్నామని అన్నారు , ఈ పరుగు లో ప్రతి ఒక్కరం భాగస్వాములై విజయవంతం ఆయన పిలుపునిచ్చారు, నగరంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు క్రీడాకారులు , జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడలను ప్రోత్సహించే ప్రతి ఒక్కరు ప్రాతినిధ్యం వహించాలని ఆయన సూచనలు ఇచ్చారు. ఈ పరుగు నగరంలోని నాలుగు ప్రాంతాల నుండి స్టేడియం వన్ టౌన్ పోలీస్ స్టేషన్,( ఖన ఖజానా) సిల్వర్ జూబ్లీ కాలేజ్, చెన్నమ్మ సర్కిల్ ప్రాంతాల నుండి ర్యాలీ , రాజ్ విహార్ కు చేరుకుంటారు అక్కడి నుండి మౌర్యాని మీదుగా స్టేడియం కు చేరుకుంటారు కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ అధ్యక్షులు కేఈ జగదీష్ కుమార్ కార్యదర్శి జి శ్రీనివాసులు జిల్లా ఒలింపిక్ సీఈవో పి విజయ్ కుమార్ ఒలింపిక్ ఉపాధ్యక్షులు షరీఫ్ అహ్మద్, క్రీడా సంఘాల ప్రతినిధులు రుద్రారెడ్డి , అవినాష్ శెట్టి, టైక్వండో సతీష్ కుమార్, కబడ్డీ సుభకర్ లు పాల్గొని ఒలింపిక్ లోగో ను ఆవిష్కరించారు.

# సూపర్ సిక్స్ పథకాల అమలుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం

## వంకాయలపాటి రాజీవ్ కుమార్ నరేష్



మాచర్ల ప్రతినిధి జూన్ 14 యువతరం న్యూస్: అర్హత గల లబ్ధిదారులకు తల్లికి వందనం నిధులు జమ – కూటమితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం కూటమి ప్రభు త్వం ఎన్నిక “ల ముందు ఇచ్చిన హామీల ప్రకారం సూపర్ సిక్స్ పథకాల అమలుకు శ్రీకారం చుట్టిందని మాచర్ల రోప్ లైన్ కాలనీ 8వ వార్డు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు వంకాయలపాటి రాజకుమార్ నరేష్ వారు మాట్లాడుతూ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు అర్హత గల లబ్ధిదా రులకు బ్యాంకు ఖాతా ల్లోకి గురువారం తల్లికి వందనం నిధులను జమచేసి ఇచ్చి న మాటనిలబెట్టుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వ హయా %ూ%లో సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటైన తల్లికి వందనం బృహ త్తర కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా సీఎం చంద్రబాబు దిగ్విజయంగా ప్రారంభించారూ లబ్ధిదారులు వారి నగదు లావాదేవీలకు సంబంధించి ఆ యా గ్రామాలలోని సచి వాల యాలలో తుది జాబితాలను సరి చూసు కోవాలన్నారు. తమ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి సూపర్ సిక్స్ పథకాల అమలకు ఎనలేని కృషి చేస్తుందన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో పల్నాటి పులి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో నియోజక వర్గంలో అనేక సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి బాటలు వెలిశాయన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమం, అభివృద్ధి తమ ప్రభుత్వ హయాంలో జరుగుతుం దన్నారు. కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు.

# సి.బెలగల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గా బైరపోవు సుంకన్న




కర్నూలు క్రీడలు జూన్ 14 యువతరం న్యూస్: శనివారం కళా వెంకట్రావు భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కోడుమూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అనంతరత్నమ్ మాదిగ ఆధ్వర్యంలో కోడుమూరు నియోజకవర్గంలోని సి. బెలగల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా భైరపోవు సుంకన్నను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా అనంతరత్నమ్ మాదిగ నియమ క పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అనంత రత్నమ్ మాదిగ మాట్లాడుతూ రాష్టం మన జిల్లా అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే రాహుల్ గాంధీ నాయకత్వంలో ఏపీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి నాయకత్వంలో ప్రతి ఒక్కరం సైనికుల వలె పోరాడాలని మాట్లాడారు. ఈ సందర్భంగా భైరపోగు సుంకన్న మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నన్ను గుర్తించి బెలగల్ మండలానికి అధ్యక్షులుగా నియమించినందుకు ధన్యవాదాలు తెలియ చేశారు. మండలంలో ప్రతి ఒక్కరిని కలుపుకొని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎం ఖాద్రి పాషా, మాజీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ నవీద్, ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి ఎన్ సుంకన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు జాన్ సదానందం తదితరులు పాల్గొన్నారు.

# రేపు,ఉపాధి హామీ ప్రజా వేదిక,బహిరంగ సభ




అమడగూరు జూన్ 14 యువతరం న్యూస్: ఆమడగూరు మండల వ్యాప్తంగా 10 గ్రామపంచాయతీలోని 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ బృందం గత పది రోజులుగా తనిఖీలు చేపట్టారు వాటిపై రేపు సోమవారం,ఎంపీడీవో కార్యాలయంలోని ఆవరణంలో ప్రజా వేదిక బహిరంగ సభ ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో మునెప్ప, ఏపీవో మధుసూదన్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా సామాజిక తనిఖీ బృందం ఉపాధి పనులను తనిఖీలు చేపట్టారని తనిఖీలు వచ్చిన సమస్యలను ప్రజా వేదిక బహిరంగ సభలో చదివి వినిపిస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, ఉపాధి హామీ సిబ్బంది , ఉపాధి కూలీలు హాజరుకావాలని వారు కోరారు.

# సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తాం



మాచర్ల ప్రతినిధి జూన్ 14 యువతరం న్యూస్: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాల్లో కీలక పథకం “తల్లికి వందనం” పెద్ద ఎత్తున అమలు చేయడంతో ముగ్గురు బిడ్డలున్న వారికి సైతం నగదు ఖాతాలో జమ కావడంతో కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ , మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాచర్ల పట్టణం లోని8వ వార్డు లోని తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియచేశారు అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు మరియు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ మరియు విద్య శాఖ మంత్రి నారా లోకేష్ ,మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి మరియు ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు చిత్రపటాలకు పాలాభిషేకం చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో మద్దిగాపు చిన్న వెంకట్రామిరెడ్డి 62బూత్ ఇంచార్జ్ వంకాయలపాటి రాజీవ్ కుమార్ మరియు,86బూత్ ఇంచార్జ్ భాగం హనుమంతు రావు, 98బూత్ ఇంచార్జ్ గెలిపోగు మరియదాస్, ఆర్కే .యువతరం న్యూస్ రిపోర్టర్ వి.రవి కుమార్ రెంటాల పుల్లారావు తుళ్లూరి శ్రీకాంత్ వంకాయలపాటి కోటేశ్వరరావు మరియు టీడీపీ, జనసేన నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు

# చిన్నారుల తల్లులు కలసి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి పాలాభిషేకం

**తల్లికి వందనం పథకం ప్రారంభం చిన్నారుల తల్లిదండ్రులకు ఆనందం**


**ధర్మవరం మన్నే సుబ్బా రెడ్డి, (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్)**






డోన్ ప్రతినిధి జూన్ 14 యువతరం న్యూస్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం పథకం కింద తల్లులకు ఖాతాలో నగదు జమ చేసిన సందర్భంగా డోన్ పట్టణంలో ఎమ్మెస్సార్ ఆఫీస్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు... చిన్నారులతో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు “చిత్రపటాని” కి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి, మాట్లాడుతూ... చిన్నారుల చదువు కోసం కూటమి ప్రభుత్వం”తల్లికి వందనం” పథకం కింద తల్లుల ఖాతాలో కూటమి ప్రభుత్వం నగదు జమ చేయడం జరిగిందని, లబ్దిదారుల ఆనందానికి అవధుల్లేవన్ని తల్లిదండ్రులు తమ సంతోషాన్ని వ్యక్తం చేయడం మనమందరం చూస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబు నాయుడుకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, ప్యాపిలి మండలం టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, బేతంచేర్ల పట్టణ బిసి సెల్ నాయకులు లోకేష్ గౌడ్, డోన్ మండలం టిడిపి తెలుగుయువత అధ్యక్షులు కోనేటి కాశీ విశ్వనాథ్ మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు చిన్నారులు పాల్గొన్నారు.

# శ్రీశిరిడి సాయిబాబా ఆలయానికి రూ:5,00009 లు విరాళం



డోన్ ప్రతినిధి జూన్ 14 యువతరం న్యూస్: కర్నూలు వాస్థవ్యులు ఎరీస్ అగ్రో లిమిటెడ్ అధినేత ఆవుల సురేష్ కుమార్ శ్రీమతి కృష్ణప్రియ దంపతులు సాయిబాబా ఆలయ అభివృద్ధికి రూ:5 లక్షల 9, రూపాయలను అందచేసారు వారికి సాయి బాబా ఆసిస్సులు మెండుగా వుండాలని కమిటీ సభ్యులు కోరినారు.కమిటీ సభ్యులు ధర్మవరం మన్నేసుబ్బారెడ్డి, పార్థసారథి,మల్లికార్జునరెడ్డి, ,శ్రీరాములు , మహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రేపు కారంపూడి లో మెగా ఉచిత వైద్య శిబిరం



కారంపూడి జూన్ 14యువతరం న్యూస్: పల్నాడు ముఖ్యంగా వెనకబడ్డ ప్రాంతం మాచర్ల నియోజకవర్గం ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని దేశంతో కారంపూడి లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేయడం జరిగిందని ప్రముఖ వైద్యులు డాక్టర్ ఉన్నం నాగమల్లికార్జునరావు అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ ఆయన మీడియాతో మాట్లాడుతూ గుంటూరు అర్కా హాస్పిటల్, పిడుగురాళ్ల ఉన్నం హాస్పిటల్ వారి సౌజన్యం లో ఉచితంగా అన్ని ఆరోగ్యం సమస్యలకు పరీక్షలు నిర్వహించి .. ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి పాల్గొననున్నారు. కారంపూడి, దుర్గి మండలాల ప్రజల సౌలభ్యం కోసం.. ఏర్పాటు చేసిన భారీ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. రోగుల కోసం ఉచిత బస్ సౌకర్యం కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం రోగులకు ఉచితంగా భోజనలు కూడా ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో టిడిపి మండల అధ్యక్షుడు గోళ్ళ. సురేష్ యాదవ్,ఎంపీపీ గాడిప్రతి. పూర్ణయ్య, కారంపూడి పట్టణ అధ్యక్షులు బొమ్మిన శేషగిరి, గ్రామ సర్పంచ్ బాలు నాయక్, కటికల. బాలకృష్ణ తోట. నరసింహారావు , తదితరులు పాలుగోన్నారు.

## బద్వేలులో జరిగిన యోగాంధ్రలో పాల్గొన్న అధికారులు సిబ్బంది





బద్వేలు ప్రతినిధి జూన్ 14 యువతరం న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్త యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా బద్వేల్ లో ఎస్బివిఆర్ కాలేజ్ గ్రౌండ్ లో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించిన ఆర్డిఓ చంద్రమోహన్.ఈ కార్యక్రమానికి మున్సిపల్, రెవెన్యూ, పోలీస్, ఫారెస్ట్ అధికారులు తో పాటు కాలేజ్ విద్యార్థి విద్యార్థులు మరియు ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డిఓ చంద్రమోహన్ మాట్లాడుతూ ప్రజలందరూ సామాజిక బాధ్యతగా ,ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని దానికి యోగ ఒకటే సరైన మార్గమని ఈనెల 21న జరుగు యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా కొంతమంది బద్వేల్ స్థానిక క్రీడా యువకులు ఆర్డిఓ గారిని మరియు కమిషనర్ మర్యాదపూర్వకంగా కలిసి సార్ మాకు బద్వేల్ లో ఒక మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో ఉన్న ఆర్డీవో కచ్చితంగా మినీ స్టేడీ ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చారు. ఇప్పుడు మీరు వచ్చారు మీరైనా ఒక మినీ స్టేడియాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరారు. సానుకూలంగా స్పందించి ఆర్డిఓ తప్పకుండా పై అధికారులతో మాట్లాడి తప్పకుండా కృషి చేస్తానని ఆయన అన్నారు.

## శుక్రవారం 13 తేదీన విత్తనాల ధాన్యం పంపిణీ చేస్తున్న చిరంజీవి నాయుడు, పంచాయతీ సర్పంచ్ రవని హార్టికల్చర్



జి.మాడుగుల జూన్ 14 యువతరం న్యూస్: 13 తేది శుక్రవారం రోజున విత్తనాలు ధాన్యం రైతులకు పంపిణీ చేసే కార్యక్రమం చేస్తున్నమని పంచాయతీ గ్రామ స్థానిక ప్రజలకు హార్టికల్చర్ మేడం సమాచారం అందించగా సమాచారం తెలుసుకునే కొంత మంది రైతులు గ్రామపంచాయతీ రైతు భరోసా కేంద్ర బిల్డింగ్ కు వచ్చి వంజరి చిరంజీవి నాయుడు, సర్పంచ్ రవని, హార్టికల్చర్ మేడం, చేతుల మీదగా విత్తనాల ధాన్యం ను కొంతమంది రైతులు కొత్తురుపాడు గాలిపాడు, ఉలివరపాడు, చెరు విధీ గ్రామాల నుండి తీసుకున్నారు. విత్తనాలు ధాన్యం తీసుకున్న రైతులకు హార్టికల్చర్ మేడం కొన్ని సంగతులు ధాన్యం పండించే విధానం, గూర్చి తెలియజేస్తూ నారు పోసే విధానం ఆకు నాటు విధానం ను అవగాహన చేశారు. పంట అగ్గి తెగులు గూర్చి వివరిస్తూ, సేంద్రియ పద్ధతితో పంటను పండించడం వల్ల ఆరోగ్యానికి ఎంతో ప్రాధాన్యత ఉంది గనుక విత్తనాలు ధాన్యం తీసుకుంటున్న రైతులు మీరు సేంద్రియ పద్ధతి విధానంతో పంటను పండించడానికి ఎక్కువగా కృషి చేయాలని కోరారు. ప్రైవేట్ గా విత్తన ధాన్యము కొనుగోలు చేస్తే కార్పొరేట్ వ్యవస్తవాలు దళారులు ధరలు పెంచి సొమ్ము చేసుకుంటారు తప్ప పంట అగ్గి తెగులుతో పాడైపోయిన రైతుకు తగిన న్యాయం చేయారని వారు స్వలాభం కొరకే చూస్తారు అని అన్నారు.ప్రభుత్వం ద్వారా రైతు భరోసా కేంద్రం నుండి మీరు తీసుకుంటున్న విత్తనాల ధాన్యం కొనుగోలు తక్కువ ధరలోనూ సబ్సిడీలోని ఉంటుందని పంట తగిన గిట్టుబాటు కు రైతు చేతికి వచ్చేలా ప్రభుత్వం కృషి చేస్తుంది అంటు , పంటకు అగ్గి తెగులు వచ్చిన పిచ్చకరి మందులు రైతు భరోసా కేంద్రం ద్వారా ప్రభుత్వం అందజేస్తుంది. గనుక ప్రతి రైతు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ ధాన్యం విత్తనాలె , కాకుండా, రాజీనా, సోలు, మొక్కజొన్న, సామలు, వంటి వివిధ విత్తనాల కూడా రైతులకు అందజేసే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుంది, గనుక ప్రతి ఒక్క రైతు సదావకాశాన్ని వినియోగించుకోవాలని కోరుకుంటున్నాను, అని అన్నారు.

## యోగా ద్వారా మానసిక ఒత్తిడిని దూరం చేసుకోండి

### నంద్యాల ఇండోర్ స్టేడియంలో మాస్ డెమో యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



నంద్యాల ప్రతినిధి జూన్ 14 యువతరం న్యూస్: ప్రతి రోజు యోగాసనాలు ఆచరించి మానసిక ఒత్తిడికి దూరం కావాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. ఈనెల 21వ తేది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నంద్యాల పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో మాస్ డెమో యోగా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ, ఆయుష్ శాఖ సీనియర్ మెడికల్ అధికారి డా. యశోధర వివిధ యోగ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రతిరోజు యోగాను ఆచరించి శారీరికంగా, మానసికంగా, ఉల్లాసంగా, జీవితంలో ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారి సూచనల మేరకు జిల్లా, మున్సిపల్, మండల, గ్రామ స్థాయిలో నెల రోజుల పాటు యోగాంధ్ర-2025 కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. జూన్ 21వ తేది అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా ప్రధానమంత్రి విశాఖపట్నంలో పాల్గొంటున్నారని... అదే సమయంలో జిల్లా అంతటా గుర్తించిన ప్రదేశాలలో యోగా కార్యక్రమాల నిర్వహణకు మాస్ డెమో కార్యక్రమాన్ని చేపట్టామని కలెక్టర్ తెలిపారు. ఇందుకు సంబంధించి యోగ గురువుల ద్వారా అన్ని మండల కేంద్రాలలో శిక్షణా కార్యక్రమాలు పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు.జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ యోగాను ప్రతి ఒక్కరు ఆచరించి జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. అనంతరం ఆనంద్ గురూజీ బృందం కార్యక్రమంలో పాల్గొన్న వారిచే యోగసనాలు వేయించారు.

# ప్రయివేట్ స్కూల్స్ మరియు కళాశాలల సమస్యలపై సమగ్ర శిక్ష

### స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస రావు తోనూ గ్రీన్ టాక్స్ తొలగింపుపై మంత్రి రాంప్రసాద్ రెడ్డి

### అభినందనలు తెలిపిన ప్రయివేట్ విద్యాసంస్థల రాష్ట్ర జెఏసి కన్వీనర్ డా పాపిరెడ్డి మదన మోహన్ రెడ్డి, కో కన్వీనర్ మోహన్ రావు మరియు స్కూల్ అసోసియేషన్ ప్రతినిధులు







బద్వేలు ప్రతినిధి జూన్ 14. యువతరం న్యూస్: ప్రయివేట్ స్కూల్స్ కళాశాలల సమస్యలపై సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస రావుతో ప్రయివేట్ విద్యాసంస్థల రాష్ట్ర జెఏసీ కన్వీనర్ డా పాపిరెడ్డి మదన మోహన్ రెడ్డి, కో కన్వీనర్ మోహన్ రావు, ప్రయివేట్ స్కూల్ అసోసియేషన్ స్కూల్స్ ప్రతినిధులు సమావేశం నిర్వహించారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో 2025-2026 విద్యాసంవత్సరంనకు విద్యాహక్కు చట్ట పరంగా పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కు ప్రభుత్వం ఫీజు ఫికెసెషన్ పై చర్చించారు.పలు అంశాలపై చర్చించారు.మినిమమ్ ఫీజు రూ 25 వేలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రీన్ టాక్స్ తొలగింపుపై మంత్రి రాంప్రసాద్ రెడ్డి కి అభినందనలు తెలిపిన ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ విద్యా బస్సులపై గ్రీన్ టాక్స్ తగ్గింపు నిర్ణయంపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిని విజయవాడ క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసి యేషన్ జేఏసీ%-% డెమోక్రటిక్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసిన అభినందనలు తెలిపారు. అనంతరం మంత్రికి పలు అంశాలపై వినతి పత్రం అందజేశారు. కరోనా కాలంలో రెండు సంవత్సరాల పాటు స్కూల్స్ మూతబడిన నేపథ్యంలో వాడుకలో లేనైనప్పటికీ విద్యా బస్సులకు పన్నులు, బీమా ఖర్చులు చెల్లించాల్సి వచ్చిందని లేఖలో పేర్కొన్నారు. (విద్యా బస్సులు) రోజుకు కేవలం 50-60 కిలోమీటర్లకే పరిమితమవుతాయని, సంవత్సరం పొడవునా 220 రోజులు మాత్రమే నడుస్తాయని, గరిష్ఠంగా 15 ఏళ్లలో 2 లక్షల కిలోమీటర్లకే వాడుక ఉంటుందని వివరించారు.ఈ నేపథ్యంలో తెలంగాణలో చేపట్టిన విధానాల మాదిరిగా ఆంధ్రప్రదేశ్‌లో కూడా వాహనాల జీవితకాలాన్ని రెండు సంవత్సరాలు పొడిగించాలని మంత్రి గారిని కోరుతూ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్, కళాశాలల అసోసియేషన్ జేఏసీ కన్వీనర్ మదన్మోహన్ రెడ్డి, కో కన్వీనర్ మోహన్ రావు, తులసి ప్రసాద్ లతో పాటు ఎంవి శ్రీనివాస రావు,సురేష్,మల్లెల శ్రీనివాస రావు, బ్రహ్మాచారి, సుందరం, మల్లికార్జున రెడ్డి,కిషోర్ కుమార్,డా పి ఆర్ రాజు, ఎస్ .శ్రీనివాస రావు,సి హెచ్ శ్రీనివాస రావు,తులసి విష్ణు ప్రసాద్,మనోహర్ రావు,అన్వర్ బాషా,దీపక్ కుమార్,శ్రీకాంత్,సందీప్ చిత్ర,సుమన్ త్యాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆర్థిక సంఘం

## నిధులను తల్లికి వందనం పథకానికి దారి మళ్లించిన రాష్ట్ర ప్రభుత్వం



జి మాడుగుల జూన్ 14 యువతరం న్యూస్: దారి మళ్లించిన రూ.446.49 కోట్లు తిరిగి రాష్ట్ర ప్రభుత్వం నుండి గ్రామ పంచాయతీ లకు జమ చేయాలి.అరకు నియోజకవర్గం ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.మౌలిక సదుపాయాల కల్పన కొరకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15 వ ఆర్థిక సంఘం నిధులను అక్షరాల రూ 446.49 కోట్లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయిస్తే,గ్రామ పంచాయితీలలో ఇప్పటివరకు నిధులు జమ కాని పరిస్థితిగ్రామాలలో రోడ్లు,త్రాగునీరు డ్రైనేజ్,శానిటేషన్ మొదలగు అభివృద్ధి కార్యక్రమాలకు వాడుకోమని కేంద్ర ప్రభుత్వం పంపించిన ఆ నిధులను రాష్ట్ర ప్రభుత్వం దరి మళ్లించి "తల్లికి వందనం తన సొంత పథక, కార్యక్రమాన్ని అవసరానికి వాడుకొని,ప్రజలను మోసం చేయడం దారుణమని,ఇది రాజ్యాంగ విరుద్ధం,చట్ట వ్యతిరేకం,న్యాయ వ్యతిరేకం దారుణమైన చర్య అని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రశ్నించారు.గత మా వైసీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు ఆర్థిక సంఘం నిధులను దారి మళ్లించిందని గగ్గోలు పెట్టిన నాటి ప్రతిపక్ష పార్టీ,నేటి అధికార కూటమి పార్టీ,ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత కచ్చితంగా ఉందని,గ్రామాల్లో కల్పించే మౌలిక సదుపాయాలైన సిసి రోడ్లు,డ్రైనేజ్,నీటి వసతి,ఇవన్నీ కూడా వైసీపీ ప్రభుత్వంలో తూచా తప్పకుండా అమలు చేసిన సందర్భాలున్నాయని తెలిపారు.15 వ ఆర్థిక సంఘం నిధులు దుర్వినియోగం చేస్తున్నారని,ప్రతి ఒక్కరూ కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు.బికేంద్రం కేటాయించిన నిధులను కూటమి ప్రభుత్వం పక్కదారి పట్టించి,తల్లికి వందనం పేరుతో తన పథకానికి అమలు చేయడం ఎంతవరకు సమంజసమని తెలిపారు.చంద్రబాబు నాయుడు మీరు ఆలోచించి,ప్రతిపక్షంగా ఉన్నప్పుడు మీరు నాటి అధికార పార్టీకి వేసిన ప్రశ్న మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోవాలని,ప్రశ్నిస్తున్నానని తెలిపారు.ఆర్థిక సంఘం నిధులను మళ్లించినందుకు,మీరు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.రాష్ట్రంలోని పలు గ్రామ పంచాయతీలో వీధి లైట్లు,కరెంట్,నీళ్లు లేక అక్కడి ప్రజలు ఎన్నో అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు.బికూటమి ప్రభుత్వం దారి మళ్లించిన రూ.446.49 కోట్లు తిరిగి రాష్ట్ర ప్రభుత్వం నుండి గ్రామపంచాయతీలకు జమ చేసి, గ్రామాల అభివృద్ధికి తోడ్పడతారని పేర్కొంటూ,లేనిపక్షంలో రాబోయే రోజుల్లో తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొనవలసి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోమాజీ ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షుడు కమ్మిడి అశోక్ వైసీపీ అరకు మండల పార్టీ అధ్యక్షుడు స్వాభి రామ్మూర్తి వైసీపీ అరకు నియోజకవర్గం సోషల్ మీడియా ఇన్చార్జ్ రామ్ వైసీపీ నాయకులు బోయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న 3 నెలల వేతనాలు ఇవ్వాలి

### సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ డిమాండ్



జమ్మలమడుగు జూన్ 14 యువతరం న్యూస్: జిల్లా వ్యాప్తంగా, మరియు జమ్మలమడుగు ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు పెండింగ్లో ఉన్న మూడు నెలల వేతనాలు ఇవ్వాలని ఎన్జీవో హోమ్ లో జరిగిన ప్రెస్మీట్లో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ జిల్లా అధికారులను కోరారు .ముఖ్యంగా జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉన్నదని ఆరోపించారు. జమ్మలమడుగు ప్రభుత్వ హాస్పిటల్లో శానిటేషన్ కార్మికులకు మూడు నెలలు దాటి నాలుగు నెలలు అవుతున్న వేతనాలు రాకపోవడం అన్యాయం అని తెలిపారు. అప్పులు తెచ్చుకున్న సరిపోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు .జీవో నెంబర్ 549 ప్రకారం 16,000 వేతన ఇవ్వాల్సి ఉండగా, కేవలం 11800 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని ఆరోపించారు. అడిగితే బెదిరించడం దుర్మార్గం అని తెలిపారు. అంతేకాకుండా 16000/ ఇవ్వాల్సినటువంటి డబ్బులు 11800/ ఇవ్వడంలో అంతర్యం ఏమిటని తెలిపారు. ఈ డబ్బులు కాంట్రాక్టర్ కాజేసి కొల్లగొట్టడం సరైనది కాదని తెలిపారు .ఈఎస్ఐ పీఎఫ్ అప్డేట్ కట్టడం లేదని ఆరోపించారు= ముఖ్యంగా వీక్లీ ఆఫ్ లు ఇవ్వకపోవడం, క్యాజువల్ సెలవులు ఇవ్వ కపోవడం సరైనది కాదని తెలిపారు. 100 పడకల ఆసుపత్రికి కేవలం 14 మంది మాత్రమే పనిచేయడం వల్ల కార్మికులకు అదనపు భారం పడుతుందన్నారు .కనుక అధికారులు ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని కార్మికుల సంఖ్యను పెంచాలని కోరారు. అంతేకాకుండా పెండింగ్లో ఉన్న వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తారు. కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటూ, వేతనంలో కోత కోస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శరత్ అనే కాంట్రాక్టర్ కార్మికుల బాధలు పట్టించుకోకుండా, కార్మికుల సొమ్మును దోచుకుంటున్న శరత్ ను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామన్నారు .ఈ ప్రెస్ మీట్ లో సిఐటియు గౌరవ అధ్యక్షుడు పట్టణ అధ్యక్షుడు ఏసుదాసు హాస్పిటల్ శానిటేషన్ గౌరవాధ్యక్షుడు వినయ్ కుమార్లు పాల్గొన్నారు.

## మా గ్రామానికి వెంటనే రోడ్డు నిర్మించి ఇవ్వండి


# అంటున్న వరంకురు గ్రామస్తులు





జి మాడుగుల జూన్ 14 యువతరం న్యూస్: వరంకురు గ్రామం వనుగుపల్లి పంచాయతీ పాడేరు మండలం అల్లూరి సీతారామరాజు జిల్లాలో చెందిన గ్రామాం నుండి ఒక గర్భిణీ స్త్రీ నీ నాలుగు కిలోమీటర్ల దూరం వరకు డోలిమోత లో ఎత్తుకొని స్థానికులు తీసుకెళ్లడం జరిగింది. అ సమయంలో స్థానిక గ్రామస్తులు మాట్లాడుతూ.మా ప్రధాన సమస్య రహదారి, రహదారి విషయమై ఎన్నోసార్లు అధికారులకు తెలియజేసినప్పటికీ ఇప్పటివరకు అధికారులు గాని, నాయకులు గాని మా గ్రామానికి రాలేదు మా గ్రామ సమస్యను తెలియజేసిన పట్టించుకోలేదు అంటూ స్థానిక గ్రామస్తులు వాపోయారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ కి ఎంపీటీసీ ల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లినా, దరఖాస్తు రూపంలో గ్రీవెన్స్ లో అధికారులకు ఇచ్చిన ఇప్పటివరకు ఎటువంటి స్పందన లేదంటూ గ్రామస్తులు ఆవేదన చెందారు. ఎన్నో ఏళ్లుగా వరంకురు గ్రామం లో జీవిస్తున్నప్పటికీ ఇప్పటివరకు మా గ్రామంలో రహదారి సౌకర్యము లేక డోలిమతలు తప్పడం లేదంటూ స్థానికులు అన్నారు. శ్రమదానం తో కొంత రోడ్డు మరమ్మత్తులు చేసుకున్న వర్షం పడిన మరో క్షణమే గుతుకలు ,గోతులు మరమ్మతులు చేసుకున్న రోడ్డు పూర్తిగా పాడైపోతుంది. మనుషులు నడవడానికి కూడా చాలా కష్టతరంగా ఉంటుంది. మా రహదారి కష్టాలు ఎప్పుడు తీరుతాయో అంటూ గ్రామస్తులు తీవ్ర ఆవేదన చెందారు. మా సమస్యను తెలుసుకున్న వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి రహదారి విషయమై మా గ్రామానికి తగిన న్యాయం చేయాలి అంటూ జిల్లా కలెక్టర్ గారిని కోరుతున్నామన్నారు అదేవిధంగా అధికారులకు ఆదేశాలు జారీచేసి మా గ్రామానికి అధికారులు వచ్చి పూర్తిస్థాయిలో విషయం తెలుసుకుని సందర్శించి సమస్యను పై అధికారులకు తెలియజేసేలా జిల్లా కలెక్టర్ గారు అధికారులు ఆదేశాలు జారీ చేయాలని చేయాలని కోరారు .

# రక్తదానం జీవితానికి వెలుగు




రక్తదానం ఒక జీవితానికి వెలుగు ఆపదలో మనిషికి ఊపిరి గుండె గదులు నిండా స్పందన ఆనందాల హాయి పరిమళం/రక్తదానం చేయాలంటే మంచి మనసు ఉండాలి మానవతా హృదయం ప్రతి ఒక్కరిలో చిగురించాలి రక్తదానానికి మించిన దానం లోకంలో మరొకటి లేదు/మనం ఇచ్చిన రక్త దానం మన రక్తం ఇతరుల శరీరంలో ప్రయాణం చేస్తుందంటే మనకు ఎంతో ఆనందం అతని జీవితానికి మన రక్తం ఊపిరిగా నిలిచిందనే సరికొత్త ఆనందం ఆనందమే మనకు త్యాగ సుగంధం/ప్రమాదంలో చిక్కుకున్న చీకటి జీవితంలో విరబూసిన వెన్నెల పూ తోట రక్తదానం కొత్త జీవితాన్ని ఇచ్చే పరిమళాలు వెజల్లిన ఆ క్షణం గుండెల్లో వెలుగుతున్న నీ రూపం దీప మై వెలుగుతుంది అతనిలో/ఆపదలో ఉన్న వ్యక్తికి నీవు చేసిన రక్తదానం అతనికి నడిచోచ్చిన ప్రాణం జీవితాన్ని మళ్లీ పూలబాటలో నడిపించావు నీ దానగుణంతోఅతనికి కొత్త జీవితాన్ని ప్రసాదించావుఆపదలో ప్రాణం నిలబెట్టే రక్తం అమృతం లాంటిది/రక్తదానం చేసే వ్యక్తి సమయానికి దేవుడు/ఒకరి ప్రాణం నిలబెట్టి క్షణంలో నీవిచ్చే రక్తదానం మానవతా హృదయానికి నిలువెత్తు సంతకం కొత్త జీవితంలోకి స్వాగతం/రక్తదానం చేస్తే గుండె వ్యాధులు దరికి రావు రక్తపోటు రాదుశరీర బరువు తగ్గుతుంది రక్తంలో ఐరన్ స్థాయి అదుపులో ఉంటుందిక్యాన్సర్ రాకుండా కాపాడుతుందిరక్తదానం చేయండి జీవితాన్ని కాపాడండి రక్తం మనిషికి అత్యవసరం మరవకండి క్షణక్షణం/

**డాక్టర్ నల్లా నరసింహమూర్తి**
**సీనియర్ తెలుగు లెక్చరర్**
**శ్రీ శ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు**
**నడిపూడి వాకర్స్ క్లబ్ జాలి వాకర్**
**కురసాల వారి వీధి**

# అభివృద్ధి సంక్షేమం తో పరుగులు పెడుతున్న కుటమి ప్రభుత్వం

**రాష్ట్ర డ్వాక్రా అంగన్వాడి సాధికార ఆర్గనైజింగ్ సెక్రటరీ మెండి కమల**



అమలాపురం ప్రతినిధి జూన్ 14 యువతరం న్యూస్: కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అభివృద్ధి సంక్షేమంలో రాష్ట్రం ఎంతో పురోగతి సాధించిందని, కొత్త వైభవాన్ని సంతరిం చుకుంద ని రాష్ట్ర డ్వాక్రా అంగన్వాడి సాధికార ఆర్గనైజింగ్ సెక్రటరీ మెండి కమల అన్నారు. గత ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రం అన్ని రంగాలలో వెనుకబడి పోయిందని రాష్ట్ర అభివృద్ధి కోసం ఎలాంటి ఆలోచన చేయలేదని రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలంటే పారిశ్రామికవేత్తలు భయపడిపోయారని ఆమె అన్నారు.అటువంటి వైసిపి పార్టీని కి బుద్ధి చెప్పి ప్రజలు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీఏ కూటమికి ఓటు వేసి చారిత్రిక విజయాన్ని అందించారని కుటమీ ప్రభుత్వం ఏడాదిపాలనలోనే కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహాయ సహకారాలతో అభివృద్ధి ని సంక్షేమాన్ని పరుగులు పెట్టించా రని ఆమె అన్నారు. పూర్తిగా పాడైపోయిన రహదారులను అన్నింటిని పునర్ నిర్మించడం జరిగిందని, పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని ఆమె తెలిపారు. ఎన్నో కంపెనీలు మన రాష్ట్రంలో పెట్టడానికి ముందుకు వస్తున్నారని ఆమె తెలిపారు. ఏడాది పాలన పూర్తి అయిన సందర్భంగా కుటుంబం ఎంతమంది పిల్లలు చదువుకున్న వారందరికీ తల్లులు ఖాతాలోకి "తల్లికి వందనం" నిధులు ఆంధ్రప్రదేశ్లో 67 లక్షల ఇరవై ఏడువేల 164 మంది విద్యార్థులకు ఈ పథకాన్ని వర్తింప చేస్తున్నారని కమల తెలిపారు సూపర్ సిక్స్ హామీలలో ఇప్పటికే పింఛన్ పెంపు ,అన్న క్యాంటీన్ ప్రారంభం, మెగా డీఎస్సీ ,దీపం టు పథకాలు అమలు చేయడం జరిగిందని ఆమె చెప్పారు.

## సుధాకర్ గౌడ్ కు కలెక్టర్ చేతుల మీదుగా జ్ఞాపిక ప్రధానం




వెల్దుర్తి జూన్ 14 యువతరం న్యూస్: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా మండల కేంద్రమైన వెల్దుర్తి లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్ గౌడ్ పత్తికొండ యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినందుకు గాను, శనివారం కర్నూల్ నగరం నందు ప్రపంచ రక్తదాన దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా చేతుల మీదుగా తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్ గౌడ్ ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందుకున్నారు.

# హైబీపీ ఉంటే ఈ లక్షణాలను లైట్ తీసుకోవద్దు గుండెపోటుకు సంకేతం కావచ్చు

అధిక రక్తపోటు ఉన్న రోగులలో గుండెపోటు ప్రమాదం ఇతరుల కంటే ఎక్కువగా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో, మీ రక్తపోటు మీ వయస్సు కంటే ఎక్కువగా ఉంటే, గుండెపోటు ఈ ప్రారంభ సంకేతాలను చిన్నవిగా పరిగణించే పొరపాటు చేయకండి.. ఎందుకంటే.. ఇవి ప్రాణాంతకంగా మారవచ్చు.. కావున ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలి.. పపంచవ్యాప్తంగా వణికిస్తోన్న సైలెంట్ కిల్లర్ డిసీజ్.. హైపర్ టెన్షన్.. అదే హైబీపీ (అధిక రక్తపోటు).. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం కోట్లాది మంది ఈ హైపర్‌టెన్షన్ సమస్యతో బాధపడుతున్నారు. తలనొప్పి, ఆకస్మిక తలతిరుగుడు, ఊపిరి ఆడకపోవడం లేదా ఛాతీ నొప్పి వంటి సమస్యలు పెరుగుతున్నట్లయితే.. మీరు అధిక రక్తపోటు రోగి అయి ఉండవచ్చు. అయితే, ఈ లక్షణం వేరే వ్యాధి వల్ల కూడా రావచ్చు.. కావున వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం. దీనితో పాటు, మీరు ఇంట్లోనే బిపి కొలిచే యంత్రంతో మీ బీపీ (రక్తపోటు) ని కూడా తనిఖీ చేసుకోవచ్చు. సిస్టోలిక్ పీడనం 180 కంటే ఎక్కువగా ఉన్నప్పుడు లేదా డయాస్టొలిక్ పీడనం 110 లేదా అంతకంటే ఎక్కువకు చేరుకున్నప్పుడు.. హైబిపి నుండి గుండెపోటు వచ్చే ప్రమాదం ఏర్పడుతుంది. 18 నుంచి 65 సంవత్సరాల వయస్సు గల పెద్దల రక్తపోటు 120/80%ఎఎ న్హ్గ% కంటే తక్కువగా ఉండాలి. మీ రక్తపోటు 130/80 %ఎఎ న్హ్గ% అయితే, జాగ్రత్తగా ఉండండి. ముఖ్యంగా ఈ లక్షణాలు కనిపించిన వెంటనే మీ వైద్యుడిని సంప్రదించండి.

**అధిక రక్తపోటు గుండెకు ఎందుకు ప్రమాదకరం?..**

బిపి అనేది శరీరంలోని అన్ని భాగాలను చేరుకోవడానికి రక్తం ఉపయోగించే ఒక రకమైన పీడనానికి సంబంధించినది. అటువంటి పరిస్థితిలో, అధిక రక్తపోటు కారణంగా, గుండెకు తగినంత విశ్రాంతి లభించదు. దీని కారణంగా హృదయ స్పందన పెరగడం ప్రారంభమవుతుంది.. ధమనులు బలహీనపడటం వలన, గుండెపోటు, స్ట్రోక్, గుండె వైఫల్యం వంటి ప్రాణాంతక పరిస్థితులు వచ్చే ప్రమాదం ఉంది.

**బిపి రోగులలో గుండెపోటు లక్షణాలు ఇవే..**

ఛాతీ నొప్పి ఛాతీలో భారం %-% బిగుతుగా ఉండటం: గుండెపోటుకు ముందు తీవ్రమైన ఛాతీ నొప్పి అత్యంత సాధారణ లక్షణం. సాధారణంగా ఈ నొప్పి ఛాతీ మధ్యలో లేదా ఎడమ వైపున అనుభూతి చెందుతుంది. ఈ నొప్పి ఛాతీలో భారంగా.. బిగుతుగా అనిపించవచ్చు.

**గుండెపోటు నొప్పి ఎక్కడ వస్తుంది?**

అమెరికన్ హార్ట్ అసోసియేషన్ ప్రకారం.. మీ చేతులు, మెడ, దవడ, కడుపులో నొప్పి లేదా అసౌకర్యం అనిపిస్తే, అది గుండెపోటుకు హెచ్చరిక సంకేతం కావచ్చు..

**ఈ విషయాలను కూడా గుర్తుంచుకోండి.**

ఛాతీ నొప్పి ఉన్నా లేకపోయినా, శ్వాస ఆడకపోవడం అనేది గుండెపై ఒత్తిడికి సంకేతం కావచ్చు. దీనితో పాటు, వికారం, తలతిరుగుతున్న భావన కూడా గుండెపోటు లక్షణాలే.. కావున ఇలాంటి లక్షణాలు కనిపిస్తే జాగ్రత్తగా ఉండాలని.. వెంటనే వైద్యులను సంప్రదించాలని పేర్కొంటున్నారు .

# అర్హులు అందరికీ తల్లికి వందనం



జి మాడుగుల జూన్ 14 యువతరం న్యూస్: పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, టిడిపి అరకువేలి మండల అధ్యక్షులు మహాదేవ్ ఇంట్లో ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం కింద తల్లుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరిగిందని తెలుగుదేశం పార్టీ అరకు వేలి మండల అధ్యక్షులు మహదేవ్ పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు పేర్కొన్నారు. తల్లికి వందనం పథకంలో భాగంగా కూటమి ప్రభుత్వం రెండు రోజులుగా అర్హుల తల్లుల ఖాతాలో డబ్బులు జమ చేస్తుండడం పై సంతోషం వ్యక్తం చేస్తూ అరకు వ్యాలీలో శనివారం ఇద్దరి నేతలు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి ఇచ్చేస్తారట అని అవగాహన చేసిన వైసీపీ నేతలు అంతా ఈరోజు ఏం మాట్లాడుతారో చూద్దామన్నారు. ఆరోజు జగన్మోహన్ రెడ్డి ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం ఒక్కరికి మాత్రమే ఇచ్చి మోసగించారన్నారు. ఈరోజు కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 15000 రూపాయలు చొప్పున ఇస్తామని చెప్పి ఆ హామీని నెరవేర్చిందన్నారు. ఇందులో రూ. 13000 తల్లులు ఖాతాలను, రూ. 2000 ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం పాఠశాలల ఖాతాల్లోనూ జమ చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. దాసు బాబు మాట్లాడుతూ అర్హత ఒకటే ప్రామాణికంగా తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎటువంటి ఆంక్షలు పెట్టలేదని ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి అదే హామీని అమలు చేస్తున్నామన్నారు. జగన్మోహన్ రెడ్డిలా సంవత్సరానికి 250 రూపాయలు చొప్పున పెంచుకుంటూ పోలేదని ఒకేసారి మొత్తం డబ్బులను తల్లుల ఖాతాలో వేస్తున్నామన్నారు. వాయిదాలనే డొంక తిరిగిడే లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తల్లికి వందనం పథకం అమలుపై సంతృప్తి వ్యక్తం అవుతుందని తెలిపారు. ఒకేరోజు రూ.10, 091 కోట్లు తల్లుల ఖాతాలో జమ అయిందని పేర్కొన్నారు.

## ఈనెల 25 వరకు సమయం ఉంది

అర్హులు ఎంతమంది ఉంటే అంత మందికి తల్లికి వందనం డబ్బులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రస్తుతం ఇచ్చిన జాబితాలో అర్హుల లిస్టులో పేర్లు ఉన్నవారికి వాళ్ళ తల్లి డబ్బులు పడుతున్నాయని అనర్హుల లిస్టులో పేరు ఉన్నవారికి సమస్య ఏంటో తెలియజేశారని వాటిని పరిష్కరించుకొని వాళ్లు కూడా సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే తల్లికి వందనం డబ్బులు పొందవచ్చు అన్నారు. తల్లికి వందనం పొందే స్థితి విషయంలో వాట్సాప్ నుంచి కూడా తెలుసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. గత ప్రభుత్వం 45 లక్షల మందికి అమ్మఒడి ఇస్తే కూటమి ప్రభుత్వం ప్రస్తుతానికి 67 లక్షల మందికి తల్లికి వందనం ఇస్తుందని తెలిపారు. ఈ సంఖ్య ఇంకా పెరుగుతుందన్నారు. అధికారులు ఇచ్చిన అర్హత లిస్టులో ఆధారంగా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుందని అర్హులుగా ఉండి ఇప్పటికీ పథకం పొందేందుకు అర్హత లిస్టులో పేరు రాకపోతే సచివాలయంలో సంప్రదించాలని ఆయన సూచించారు.

# టేక్కే మార్కెట్ యార్డులో 5 వేల మందితో యోగ నిర్వహణ














**సోమవారం ఉదయం 10:30 గంటలకు పిజిఆర్ఎస్**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**

నంద్యాల బ్యూరో జూన్ 14 యువతరం న్యూస్: యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా ఈనెల 16వ తేదీ నంద్యాల పట్టణంలోని టేక్కే మార్కెట్ యార్డులో 5 వేల మందితో మెగా యోగ కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 16వ తేదీ సోమవారం నాడు పెద్ద ఎత్తున జరిగే యోగా కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ భాగస్వామ్యం కావాలని కలెక్టర్ సూచించారు. గ్రామ సచివాలయ సిబ్బంది మొదలు కొని జిల్లా స్థాయి అధికారుల వరకు అందరూ భాగస్వాములై యోగా అభ్యాసాలు అవలంబించాలన్నారు. యోగ నిర్వహణ నేపథ్యంలో సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఉదయం 10:30 గం.లకు ప్రారంభిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ మార్పును గమనించి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రోజుకు ఎన్ని కీర దోసకాయలు తినడం మంచిది నిపుణులు ఏం చెబుతున్నారంటే



కీరదోసకాయలో మెగ్నీషియం, జింక్, ఫాస్ఫరస్, ఐరన్ వంటి విటమిన్లు ఉంటాయి. దీనిని తినడం వల్ల కిడ్నీల్లో రాళ్లు కరిగిపోయి.. మూత్ర సమస్యలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. కీరదోసలో కాన్సర్‌ను నిరోధించే గుణాలు ఉన్నాయి. శరీర అవసరాలను బట్టి 2 నుంచి 3 కీరదోస తినాలి. ఏదైనా ఎక్కువగా వేసవిలో కీర దోసకాయ తినడం ఆరోగ్యానికి మంచిదనే విషయం మనందరికీ తెలిసిందే.. కీర దోసకాయలు పోషకాలు అధికంగా ఉండే కూరగాయలు. ఇవి హైడ్రేషన్, ఎముక ఆరోగ్యం, గుండె ఆరోగ్యం, జీర్ణక్రియ, రక్తంలో చక్కెర నియంత్రణ, బరువు తగ్గడం, చర్మ ఆరోగ్యం వంటి అనేక ప్రయోజనాలు కలిగి ఉంటాయి. రోజూ క్రమం తప్పకుండా కీరదోసకాయను తినటం వల్ల శరీరానికి తేమను అందిస్తూ హైడ్రేషన్‌ను పెంచుతుంది. ఇవి ఎముకలు బలంగా ఉండటానికి, గుండె ఆరోగ్యం మెరుగుపరచడానికి, జీర్ణక్రియ సజావుగా ఉండటానికి, చర్మం ఆరోగ్యాన్ని కూడా మెరుగు పడేలా చేస్తుంది. అయితే, రోజుకు ఎన్ని కీరదోసకాయలో మీకు తెలుసా..? ఇక్కడ తెలుసుకుందాం.. కీర దోసకాయ శరీరంలో వేడిని తగ్గిస్తుంది. ఊబకాయంతో బాధపడేవారికి కీరదోస మంచి ఔషధంగా పనిచేస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు. అంతేకాదు డయాబెటిస్‌ను నియంత్రణలో ఉంచుతుంది. శరీరంలో చక్కెర నిల్వలను తగ్గించి షుగర్‌ను అదుపులో ఉంచుతుంది. అందువల్ల షుగర్ ఉన్న వారు కీరా తినాలని సూచిస్తున్నారు. కీరదోసలో నీరు పుష్కలంగా ఉంటుంది. వేసవిలో కీరదోస తింటే శరీరం చల్లబడుతుంది. కీరదోసకాయలో మెగ్నీషియం, జింక్, ఫాస్ఫరస్, ఐరన్ వంటి విటమిన్లు ఉంటాయి. దీనిని తినడం వల్ల కిడ్నీల్లో రాళు కరిగిపోయి.. మూత్ర సమస్యలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. కీరదోసలో కాన్సర్‌ను నిరోధించే గుణాలు ఉన్నాయి. శరీర అవసరాలను బట్టి 2 నుంచి 3 కీరదోస తినాలి. ఏదైనా ఎక్కువగా తినడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయి. కొందరికి కీరదోస తింటే ఆమ్లత్వం లేదా త్రేనుపులు వస్తాయి. ఉదయం ఖాళీ కడుపుతో దోసకాయ తినడం మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.రోజుకు ఎన్ని కీర దోసకాయలు తినడం మంచిది..! నిపుణులు ఏం చెబుతున్నారంటే. కీరదోసకాయలో మెగ్నీషియం, జింక్, ఫాస్ఫరస్, ఐరన్ వంటి విటమిన్లు ఉంటాయి. దీనిని తినడం వల్ల కిడ్నీల్లో రాళ్లు కరిగిపోయి.. మూత్ర సమస్యలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. కీరదోసలో కాన్సర్‌ను నిరోధించే గుణాలు ఉన్నాయి. శరీర అవసరాలను బట్టి 2 నుంచి 3 కీరదోస తినాలి. ఏదైనా ఎక్కువగా

**రోజుకు ఎన్ని కీర దోసకాయలు తినడం మంచిది..!**

**నిపుణులు ఏం చెబుతున్నారంటే..**

వేసవిలో కీర దోసకాయ తినడం ఆరోగ్యానికి మంచిదనే విషయం మనందరికీ తెలిసిందే.. కీర దోసకాయలు పోషకాలు అధికంగా ఉండే కూరగాయలు. ఇవి హైడ్రేషన్, ఎముక ఆరోగ్యం, గుండె ఆరోగ్యం, జీర్ణక్రియ, రక్తంలో చక్కెర నియంత్రణ, బరువు తగ్గడం, చర్మ ఆరోగ్యం వంటి అనేక ప్రయోజనాలు కలిగి ఉంటాయి. రోజూ క్రమం తప్పకుండా కీరదోసకాయను తినటం వల్ల శరీరానికి తేమను అందిస్తూ హైడ్రేషన్‌ను పెంచుతుంది. ఇవి ఎముకలు బలంగా ఉండటానికి, గుండె ఆరోగ్యం మెరుగుపరచడానికి, జీర్ణక్రియ సజావుగా ఉండటానికి, చర్మం ఆరోగ్యాన్ని కూడా మెరుగు పడేలా చేస్తుంది. అయితే, రోజుకు ఎన్ని కీరదోసకాయలో మీకు తెలుసా..? ఇక్కడ తెలుసుకుందాం.. కీర దోసకాయ శరీరంలో వేడిని తగ్గిస్తుంది.

# సూర్య సినిమాలు.. ఒక్కొక్కటి మిస్ అవుతున్నాయా?




కోలీవుడ్ స్టార్ హీరో సూర్య వరుస సినిమాలను లైన్ లో పెడుతున్న విషయం తెలిసిందే. వాటిని పూర్తి చేస్తూ థియేటర్స్ లో సందడి చేస్తున్నారు. కానీ సరైన హిట్స్ ను సొంతం చేసుకోలేకపోతున్నారు. ఆయన బ్లాక్ బస్టర్ హిట్ కొట్టి చాలా కాలమే అయింది. భారీ అంచనాలతో సినిమాలు విడుదల అవుతున్నా.. బోల్తా కొడుతూనే ఉన్నాయి. ఇటీవల ఆయన నటించిన కంగువా, రెట్రో సినిమాలు.. కచ్చితంగా హిట్ అవుతాయని అటు సూర్య.. ఇటు మేకర్స్ అనుకున్నారు. కానీ తీరా చూస్తే సీన్ రివర్స్ అయింది. కంగువా అయితే రూ.2000 కోట్లు వస్తాయని నిర్మాతలు అన్నారు. సగం కూడా రాలేదు. రెట్రోకి లాభాలు వచ్చాయని టాక్ వచ్చినా అది నిజం మాత్రం కాదు. ఇప్పుడు సూర్య సరైన హిట్ కోసం వెయిట్ చేస్తున్నారు. ప్రస్తుతం వెంకీ అట్లూరితో వర్క్ చేస్తున్నారు. మరికొద్ది రోజుల్లో ఆ సినిమా షూటింగ్ స్టార్ట్ అవ్వనుంది. రీసెంట్ గా సూర్య, వెంకీ అట్లూరి పళని టెంపుల్ కు వెళ్లారు. ప్రత్యేక పూజలు కూడా చేశారు. సినిమా కచ్చితంగా భారీ హిట్ అవ్వాలని మురుగన్ ను సూర్య మొక్కుకున్నారేమో మరి! అయితే ఇప్పుడు సినీ వర్గాల్లో సూర్య మూవీస్ కోసం చర్చ నడుస్తోంది. సినిమాలను ఫిక్స్ చేసే ప్రక్రియలో.. చేతులోకి వచ్చిన కొన్ని ఉత్తేజకరమైన ప్రాజెక్టులను సూర్య మిస్ అవుతున్నారని అంటున్నారు. అది కొంతవరకు కరెక్ట్ అనే చెప్పాలి. ఎందుకంటే రీసెంట్ సినిమాల రిలీజ్ తర్వాత పలు ప్రాజెక్టుల్లో నుంచి సూర్యను తప్పించినట్లు టాక్ వినిపిస్తోందిమహాభారతంలోని కర్ణుడి పాత్ర ఆధారంగా సూర్య.. బాలీవుడ్ లో భారీ బడ్జెట్ మూవీని ప్లాన్ చేశారు. మూడు పార్టుల్లో తీస్తారని అప్పుడు టాక్ వచ్చింది. కానీ కంగువా రిలీజ్ తర్వాత ఆ ప్రాజెక్ట్ ఏమైందో కూడా తెలియలేదు. పలు ఇష్యూల వల్ల సినిమా ఆగిపోయిందని కొద్ది రోజుల క్రితం సోషల్ మీడియాలో టాక్ వినిపించింది. ప్రస్తుతం సుధా కొంగర దర్శకత్వం వహిస్తున్న పరాశక్తి మూవీలో లీడ్ రోల్ సూర్యనే పోషించాల్సింది. కానీ ఇప్పుడు శివ కార్తికేయన్ నటిస్తున్నారు. కోలీవుడ్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ కూడా సూర్యతో సూపర్ హీరో మూవీ చేయాలని ప్లాన్ వేసినట్లు వినిపించింది. కానీ ఇప్పుడు ఆయన బాలీవుడ్ నటుడు అమీర్ ఖాన్ తో ప్లాన్ చేస్తున్నారట ప్రముఖ దర్శకుడు వెట్రిమారన్ తో సూర్య ఓ సినిమా చేయనున్న విషయం తెలిసిందే. అందులో సూర్య బదులు స్టార్ హీరో శింబు లీడ్ రోల్ లో నటించనున్నట్లు ఇప్పుడు ప్రచారం జరుగుతోంది. దీంతో ఇవన్నీ విని సూర్య ఫ్యాన్స్ నిరాశ వ్యక్తం చేస్తున్నారు. ఇంట్రెస్టింగ్ ప్రాజెక్టులను తమ హీరో మిస్ అవుతున్నారని అంటున్నారు. సెలక్షన్ పై ఫోకస్ చేయాలని సూచిస్తున్నారు.




# తేజ్ మాస్ సంబరాలు.. ఫ్యాన్స్ కి పండగేనా..?

మెగా మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ ప్రస్తుతం చేస్తున్న సినిమా సంబరాల యేటి గట్టు. రోహిత్ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమా పీరియాడికల్ మూవీగా వస్తుంది. మెగా మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ ప్రస్తుతం చేస్తున్న సినిమా సంబరాల యేటి గట్టు. రోహిత్ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమా పీరియాడికల్ మూవీగా వస్తుంది. సినిమా టైటిల్ గ్లింప్స్ తోనే ఒక హైప్ తెచ్చిన తేజ్ సినిమాతో భారీ ప్లానింగ్ తోనే వస్తున్నాడని అనిపిస్తుంది. తేజ్ సంబరాల యేటిగట్టు సినిమాలో యాక్షన్ సీన్స్ మాస్ ఆడియన్స్ కి స్పెషల్ ట్రీట్ అందిస్తాయని అంటున్నారు. సినిమాలో మాస్ సంబరాలు ఫ్యాన్స్ కి పండగ చేసుకునేలా ఉంటాయట. ఈ సినిమా కథ కథనం యాక్షన్ సీన్స్ కూడా చాలా ప్రత్యేకంగా ఉంటాయని అంటున్నారు. తేజ్ సినిమాల్లో ఇప్పటివరకు రాని విధంగా సంబరాల యేటిగట్టు మాస్ మేనియా ఉంటుందని తెలుస్తుంది. సంబరాల యేటిగట్టు సినిమా లో తేజ్ సరసన ఐశ్వర్య లక్ష్మి హీరోయిన్ గా నటిస్తుంది. సినిమాలో ఆమె పాత్ర కూడా చాలా పవర్ ఫుల్ గా ఉంటుందని టాక్. ఈ సినిమాను ప్రైమ్ షో ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో నిరంజన్ రెడ్డి నిర్మిస్తున్నారు. మెగా ఫ్యాన్స్ కి ఇష్టమైన యువ హీరో సాయి తేజ్. అందుకే అతని సినిమాలను వారు ఎంకరేజ్ చేస్తారు. ఐతే మధ్యలో కాస్త గ్యాప్ వచ్చినా కూడా మళ్లీ తిరిగి హిట్ ట్రాక్ ఎక్కాలని చూస్తున్నాడు సాయి తేజ్. బ్రో తర్వాత తేజ్ చేస్తున్న సంబరాల యేటిగట్టు సినిమా మెగా హీరో నుంచి రాబోతున్న మాస్ ఎంటర్టైనర్ గా వస్తుంది. మరి ఈ సినిమా తేజ్ కోరిక తీస్తుందా లేదా అన్నది చూడాలి. సాయి తేజ్ లోని మాస్ మేనియాని నూతన దర్శకుడు రోహిత్ పర్ఫెక్ట్ గా పట్టేశాడని అంటున్నారు. సినిమా రషెస్ చూసి తేజ్ అండ్ మిగతా టీం కూడా సినిమాపై చాలా నమ్మకంతో ఉన్నారట. మరి ఈ మూవీతో తేజ్ కంబ్యాక్ ఇస్తాడా లేదా అన్నది చూడాలి. మెగా మేనమామల ఎనర్జీని మ్యాచ్ చేస్తూ తేజ్ తెరంగేట్రం చేసిన అతి తక్కువ టైం లోనే మెగా ఫ్యాన్స్ కి దగ్గర కాగా నెక్స్ట్ లెవెల్ కి వెళ్లాలని చేస్తున్న ఈ ప్రయత్నాలు ఎంతవరకు ఫలిస్తాయి అన్నది చూడాలి. మెగా హీరోల్లో తిరిగి ఫాం లోకి రావాల్సిన హీరోల లిస్ట్ చాలా పెద్దగానే ఉంది. ఐతే తేజ్ సంబరాల యేటిగట్టుతో మాత్రం తప్పకుండా ఒక రేంజ్ లో ఉండే ఛాన్స్ ఉంటుందని అంటున్నారు.

# ఇద్దరు ముద్దులతో మొదలు పెట్టారా?



ప్రేమకు వయసుతో సంబంధం ఉండదంటారు. మనసు మాత్రమే ముఖ్యం. ఆ మనసు కల్మషం లేకుండా స్వచ్ఛంగా ఉంటే చాలు. ప్రేమకు వయసుతో సంబంధం ఉండదంటారు. మనసు మాత్రమే ముఖ్యం. ఆ మనసు కల్మషం లేకుండా స్వచ్ఛంగా ఉంటే చాలు. అంతక మించి ప్రేమకు ఏం కావాలి. సరిగ్గా ఇదే అంశంతో బాలీవుడ్ లో 'పరివారిక్ మనురంజన్' చిత్రం తెరకెక్కుతుంది. తాజాగా ఈ సినిమా ప్రారంభమైంది. ఇందులో అతిదిరావు హైదరీ- పంకజ్ త్రిపాఠి జంటగా నటిస్తున్నారు. అంటే కథ ప్రకారం ఇందులో హీరోయిన్ కన్నా హీరో చిన్నవాడు అని అర్దం. ఇద్దరు ప్రేమలో పడతారు. ఆ ప్రేమ హాస్యం తో కూడినది. అలాగని రొమాన్స్ కి ఛాన్స్ లేదు అనుకునేరు. అనుకుంటే పెద్ద పొరపాటు జరిగినట్లే . ఎందుకంటే సినిమా ప్రారంభమే ముద్దులతో ప్రారంభమైందని సమాచారం. అతిది రావు హైదరి-పంకజ్ త్రిపాఠి కెమెరా ముందు లైవ్ లిప్ లాక్ తోనే తొలి షాట్ పడిందట. కామెడీ ప్రధానంగా సాగే చిత్రం అయినా రొమాంటిక్ సన్నివేశాల విషయంలో మేకర్స్ ఎక్కడా తగ్గలేదు. వి. శర్మ దర్శకత్వం వహిస్తోన్న చిత్రమిది. పరివారిక్ మ్యాడ్ నెస్ టైటిల్ తో తెరకెక్కుతుంది. మరి ముద్దులతో మొదలైన యుద్ధం ఎంత దూరం ముగింపు వచ్చే సరికి ఇంకెన్ని విధ్వంసాలు జరుగుతాయో. రొమాంటిక్ సన్నివేశాల్లో అతిది రావు హైదరీ ప్రత్యేకత వేరు. హైదరాబాద్ బ్యూటీ అయినా అమ్మడు దర్శకు ల హీరోయిన్. రొమాంటిక్ సన్నివేశాల విషయంలో దర్శకులకు కట్టుబడి పని చేస్తుంది. బాలీవుడ్ సహా తెలుగు చిత్రాల్లోనూ నటిగా తన మార్క్ వేసింది. అయితే టాలీవుడ్ లో మాత్రం బిజీ నటిగా మారలేకపోయింది. ప్రస్తుతం ఇతర భాషల్లో ఎక్కువగా సినిమాలు చేస్తోంది. అన్నట్లు ఈ బ్యూటీ నటుడు సిద్దార్ధ్ వైఫ్ అన్న సంగతి తెలిసిందే. ఇద్దరు ప్రేమ వివాహం చేసుకున్నారు.

# టాలీవుడ్ బడా సినిమాలు.. ఇంకెప్పుడు రిలీజ్ అవుతాయో?



కానీ ఇప్పుడు మూడు సినిమాలు మాత్రం.. ఇంకా రిలీజ్ విషయంపై క్లారిటీ రావడం లేదు. టాలీవుడ్ లో ప్రస్తుతం అనేక బడా సినిమాలు రూపొందుతున్న విషయం తెలిసిందే. కొన్ని శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుండగా.. మరికొన్ని పూర్తి చేసుకున్నాయి. ఇంకొన్ని రిలీజ్ కు సిద్ధమయ్యాయి. డేట్స్ ను ఖరారు చేసుకున్నాయి. కానీ ఇప్పుడు మూడు సినిమాలు మాత్రం.. ఇంకా రిలీజ్ విషయంపై క్లారిటీ రావడం లేదు. అందుకే కారణం పోస్ట్ ప్రొడక్షన్ పనులే. అవి ఇప్పటికే మొదలైనా.. పూర్తి కాకపోవడం వల్ల మేకర్స్ ఇంకా ఎప్పుడు సినిమాను విడుదల చేస్తారో క్లారిటీ ఇవ్వడం లేదు. ఆ మూడు సినిమాలు ఏంటంటే.. మెగాస్టార్ చిరంజీవి విశ్వంభర, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు, రౌడీ హీరో విజయ్ దేవరకొండ కింగ్ డమ్. ముందుగా విశ్వంభర విషయానికొస్తే.. చిరంజీవి- వశిష్ఠ కాంబినేషన్ లో రూపొందిన ఆ మూవీ షూటింగ్ ఎప్పుడో కంప్లీట్ అయింది. సోషియో ఫాంటసీ జోనర్ లో రూపొందింది. ఇప్పుడు సీజీ వర్క్ జరుగుతోంది. సినిమాలో 70శాతం సీజీ వర్కే ఉంటుందని టాక్. అందుకే వివిధ స్టూడియోలు వర్క్ చేస్తున్నాయి. ఇంకా పూర్తి అవుట్ పుట్ రాలేదని సమాచారం. అది జరిగాకే రిలీజ్ డేట్ అనౌన్స్ చేస్తారని తెలుస్తోంది. మెగాస్టార్ అలాగే చేయమని చెప్పారని టాక్. మరోవైపు, హరిహర వీరమల్లు విడుదలను మరోసారి వాయిదా వేశారు మేకర్స్. ప్రతి ఫ్రేమ్ పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని, అందుకే మరికొంత సమయం తీసుకుంటున్నామని తెలిపారు. కానీ కొత్త డేట్ ను అనౌన్స్ చేయలేదు. త్వరలో ట్రైలర్ ను రిలీజ్ చేస్తామని మాత్రం చెప్పారు. అయితే విజయ్ దేవరకొండ కింగ్ డమ్.. మూవీ ఇప్పటికే కంప్లీట్ అయింది. కానీ లెంగ్త్ ఇష్యూస్ వచ్చాయని.. క్రిస్పీ వెర్షన్ రెడీ చేసిన తర్వాత మళ్లీ రీషూట్ కు మేకర్స్ వెళ్లారని తెలుస్తోంది. ఇంకా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ పెండింగ్ ఉందని సమాచారం. మొదట సమ్మర్ లో రిలీజ్ చేస్తామని ప్రకటించిన మేకర్స్.. ఆ తర్వాత జులై 4కి పోస్ట్ పోన్ చేశారు. ఇప్పుడు ఆ రోజు కూడా సినిమా రావడం డౌటేనని అంటున్నారు. కానీ వాయిదా వేసే ఆలోచన లేదని ఇటీవల నాగవంశీ చెప్పారు. ఇప్పుడు జులై 4న వీరమల్లు రిలీజ్ అయ్యే ఛాన్స్ ఉందని టాక్ వినిపిస్తోంది. అదే కనుక నిజమైతే కింగ్ డమ్ మళ్లీ వాయిదా పడడం పక్కా అని చెప్పవచ్చు. విశ్వంభర దసరాకు వస్తుందని వినికిడి. మరి ఎప్పుడు మూడు సినిమాలు రిలీజ్ అవుతాయో చూడాలి.

# బుచ్చిబాబు ఉండగా చరణ్ ఫ్యాన్స్ కు టెన్షన్ ఎందుకు?



ఈ విషయంలో ఫ్యాన్స్ టెన్షన్ కు అర్థమున్నప్పటికీ పెద్ది టీజర్ వారి టెన్షన్ ను చాలా వరకు పోగొట్టింది. ఆ టీజర్ కు రెహమాన్ ఇచ్చిన బీజీఎం చాలా బావుంది. కమల్ హాసన్ హీరోగా లెజండరీ డైరెక్టర్ మణిరత్నం దర్శకత్వంలో తెరకెక్కిన థగ్ లైఫ్ సినిమా రీసెంట్ గానే ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సినిమా మీద రామ్ చరణ్ ఫ్యాన్స్ కు ముందు నుంచే కన్నుంది. దానిక కారణం థగ్ లైఫ్ సినిమాకీ, చరణ్ తర్వాతి సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్ ఒకరే అవడం. ఆయన మరెవరో కాదు, ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్. థగ్ లైఫ్ సినిమాకు రెహమాన్ మంచి మ్యూజిక్ ఇచ్చి ఉంటే చరణ్ ఫ్యాన్స్ ఊపిరి పీల్చుకునేవారు కానీ థగ్ లైఫ్ లో సాంగ్స్ తో పాటూ రీరికార్డింగ్ కూడా మరీ నీరసంగా ఉండటంతో ఇప్పుడు చరణ్ ఫ్యాన్స్ లో టెన్షన్ మొదలైంది. మణిరత్నం లాంటి డైరెక్టరే రెహమాన్ నుంచి బెస్ట్ మ్యూజిక్ తీసుకోలేకపోయినప్పుడు బుచ్చిబాబు ఎలాంటి ట్యూన్స్ తీసుకుంటాడోననే డౌట్ వారిలో ఎక్కువైంది. ఈ విషయంలో ఫ్యాన్స్ టెన్షన్ కు అర్థమున్నప్పటికీ పెద్ది టీజర్ వారి టెన్షన్ ను చాలా వరకు పోగొట్టింది. ఆ టీజర్ కు రెహమాన్ ఇచ్చిన బీజీఎం చాలా బావుంది. రెహమాన్ వెంటపడి మరీ బుచ్చిబాబు ఈ ట్యూన్ ను ఫైనల్ చేశాడని, ఇదే తరహాలో పాటలు కూడా చేయించుకుంటే బావుంటుందని మెగా ఫ్యాన్స్ ఆశపడుతున్నారు. అయితే బుచ్చిబాబు కూడా తన గురువు సుకుమార్ లాగానే ఏ విషయంలోనూ కాంప్రమైజ్ అవ్వడు. ఉప్పెన విషయంలో ఆల్రెడీ ఆ విషయం ప్రూవ్ అయింది. దేవీ శ్రీ ప్రసాద్ నుంచి చార్ట్ బస్టర్ ఆల్బమ్ ను రాబట్టుకున్నాడు బుచ్చిబాబు. అంతేకాదు, పెద్ది క్యాస్టింగ్ విషయంలో కూడా బుచ్చిబాబు ఎక్కడా కాంప్రమైజ్ కాలేదు. తను కోరుకున్న వాళ్లను ఒప్పించి మరీ సినిమాను సెట్స్ పైకి తీసుకెళ్లాడంటే బుచ్చిబాబు తన సినిమా విషయంలో ఎంత కసితో ఉంటాడో అర్థమయ్యేలా చేశాడు. అసలే రెహమాన్ కు స్ట్రయిట్ తెలుగు బ్లాక్ బస్టర్ లేదనే నెగెటివ్ సెంటిమెంట్ ఉంది.




# పొట్టి డ్రెస్ లో రెబా.. యమా అందంతో వారెవ్వా!

ముద్దుగుమ్మ, హీరోయిన్ రెబా మోనిక జాన్ గురించి అందరికీ తెలిసిందే. అందం, అభినయంతో తనకంటూ స్పెషల్ క్రేజ్ సంపాదించుకుంది అమ్మడు. ముద్దుగుమ్మ, హీరోయిన్ రెబా మోనిక జాన్ గురించి అందరికీ తెలిసిందే. అందం, అభినయంతో తనకంటూ స్పెషల్ క్రేజ్ సంపాదించుకుంది అమ్మడు. తన యాక్టింగ్ అండ్ గ్లామర్ తో యూత్ లో మంచి ఫేమ్ రెబా సొంతం. అదే సమయంలో నెట్టింట బ్యూటీ ఫుల్ యాక్టివ్. ఎప్పటికప్పుడు ఆమె పిక్స్ వైరలవుతుంటాయి. తన ఫ్యాన్స్ అండ్ నెటిజన్లకు తరచూ ట్రీట్స్ ఇచ్చే రెబా.. ఇప్పుడు ఫారిన్ ట్రిప్ లో ఫుల్ ఎంజాయ్ చేస్తోంది. థాయిలాండ్ లో ప్రస్తుతం చిల్ అవుతున్న అమ్మడు.. లేటెస్ట్ గా సోషల్ మీడియాలో తన ట్రిప్ కు సంబంధించిన ఫోటోలు షేర్ చేసింది. ప్రస్తుతం అవి తెగ చక్కర్లు కొడుతున్నాయి. అందరినీ ఆకట్టుకుంటున్నాయి కూడా. "ఎప్పటి నుంచో ఫ్యామిలీ ట్రిప్ కు వెళ్దామనుకుంటున్నా. కానీ పోస్ట్ పోన్ అవుతుంది. ఎట్టకేలకు ఇప్పుడు వెళ్లాను. థాయ్ ల్యాండ్ లో ఎంతో హ్యాపీగా ఎంజాయ్ చేశాం. ఈ ట్రిప్ చాలా స్పెషల్. పుకెట్ లో బెస్ట్ థాయ్ ఫుడ్ ఆస్వాదించాం. పెర్ఫెక్ట్ టూర్ గైడ్ దొరికాడు. మా వైబ్, ఎనర్జీకి సరిపోయారు" అంటూ రాసుకొచ్చింది రెబా. అయితే రెబా పోస్ట్ చేసిన పిక్స్ లో తన ఫ్యామిలీ మెంబర్స్ ఉన్నారు. ఆమె మాత్రం తన అందంతో స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది. బ్లాక్ కలర్ పొట్టి డ్రెస్ లో సందడి చేసిన అమ్మడు ఇచ్చిన పోజులు చాలా క్యూట్ గా ఉన్నాయి. సూపర్ పిక్స్ అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. క్యూట్ మేడమ్ అంటూ నెట్టింట సందడి చేస్తున్నారు. కాగా, రెబా కెరీర్ విషయానికొస్తే.. మలయాళం మూవీ జాకోబింటె స్వర్గరాజ్యంతో సినీ ఇండస్ట్రీలోకి ఆమె అడుగులు పడ్డాయి. ఆ తర్వాత ఎక్కువగా తమిళ్ సినిమాల్లోనే కనిపించింది అమ్మడు. ఫోరెన్సిక్, జరుగండి, బిగిల్, మైఖేల్, ఎఫ్.ఐ.ఆర్, బూ తదితర కోలీవుడ్ సినిమాల్లో నటించి మెప్పించిందనే చెప్పాలి. అయితే సామజవరగమన మూవీతో టాలీవుడ్ ఆడియన్స్ కు చేరువైంది రెబా. అందులో ఆమె యాక్టింగ్ కు మంచి మార్కులే పడ్డాయి. కాస్త గ్యాప్ తీసుకుని రీసెంట్ గా మ్యాడ్ స్క్వేర్ మూవీలోని స్వాతి రెడ్డి సాంగ్ తో కుర్రకారును ఊపేసింది. ప్రస్తుతం రజనీకాంత్ కూలీ, దళపతి విజయ్ జన నాయగన్, సకల కళా వల్లభ చిత్రాలతో బిజీగా ఉంది. మరి అప్ కమింగ్ మూవీస్ తో ఎలాంటి హిట్స్ దక్కించుకుంటుందో వేచి చూడాలి.

%Editor, Printed, Published and Owned by RACHAKONDACHANDRASEKHAR RAO%, »»%HNO-14-15/3, INDIRA GANDHI NAGAR, VELDURTHI, VELDURTHI MANDAL, KURNOOL DIST, ANDHRAPRADESH..RNI APTEL/2023/88231 Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A. BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP . E-mail: yuvatharamtelugudaily@gmail.com, Cell: +9199899 24749.